అవగాహనకు అవకాశం కల్పించండి

విశాలాంధ్ర-గుంటూరు : విద్యార్థులకు 'ది రోల్ ఆఫ్ ఇస్రో ఇన్ మెడికల్ సైన్సెస్' అనే అంశంపై తమ క్లబ్ ద్వారా అవగాహన కల్పించడానికి అవకాశం కల్పించాలని చిల్డ్రన్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకులు జి.శాంతమూర్తి కోరారు. మంగళగిరిలోని ఏయిమ్స్ డైరెక్టర్ ముఖేశ్ త్రిపాఠిని మర్యాదపూర్వకంగా కలిశారు. స్పేస్ ఎడ్యుకేషన్ ఇన్ఫర్మేషన్ కిట్ అందజేసి శాలువాతో సత్కరించారు. శాంత మూర్తి మాట్లాడుతూ గత రెండు దశాబ్ధాలుగా అంతరిక్ష విజ్ఞా నంపై పాఠశాల, కళాశాల విద్యార్థులకు తమ క్లబ్ ద్వారా అనేక అవగా హన కార్యక్రమాలు నిర్వహించినట్లు డైరెక్టర్ దృష్టికి శాంతమూర్తి తీసుకువచ్చారు.

ప్రజా సమస్యలపై పోరాటం భేష్

విశాలాంధ్ర-మంగళగిరి : ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలని జనసేన నాయకుడు ఆమంచి స్వాములు పిలుపునిచ్చారు. మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని కాజలో జనసేన నాయకుడు కంకణాల శంకర్ నివాసానికి ఆమంచి స్వాములు బుధవారం వచ్చారు. ఇటీవల ఆమంచి స్వాములు జనసేన పార్టీలో చేరేందుకు భారీ ర్యాలీగా వచ్చిన సంగతి తెలిసిందే. కాజ టోల్ ప్లాజా వద్ద కంకణాల శంకర్ భారీ గజమాలతో ఆమంచి స్వాములును సత్కరించి స్వాగతం పలికారు. కంకణాల శంకర్‌ను స్వాములు అభినందించారు. ప్రజా సమస్యలపై కంకణాల శంకర్ చేస్తున్న పోరాటలను ఎప్పటికప్పుడు మాధ్యమాల ద్వారా తాను తెలుసుకుంటున్నానని స్వాములు తెలిపారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే వారికి పార్టీలో గుర్తింపు ఉంటుందని అన్నారు. శంకర్ చేస్తున్న కార్యక్రమాలను పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకెళ్ళతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కంకణాల హనుమంతరావు, నీలాద్రి వంశీ, టంకసాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్య బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-మంగళగిరి : కొత్తపేటలో నివాసం ఉంటున్న చప్పాల వెంకటేశ్వంరావు, విశ్రాంతమ్మ, బేతపూడి గ్రామానికి చెందిన జుటు వెంకట రత్నం అనే వారు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారని స్థానిక వైసీపీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అనారోగ్య బాధితులు సమస్యలు విన్న వెంటనే వైద్య ఖర్చులకి ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున మొత్తం రూ.30 వేలను అనారోగ్య బాధితులకు స్థానిక వైసీపీ నాయకుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు, నాయకులు ఆకురాతి రాజేష్, ఎండీ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

ఐబీపీఎస్ ప్రిలిమినరీ పరీక్షకు శిక్షణా శిబిరం

విశాలాంధ్ర-గుంటూరు : స్థానిక శ్రీ షిరిడీ సాయి సేవా ట్రస్టు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో పేద, దిగువ మధ్యతరగతి విద్యార్థులకు ఐబీపీఎస్-క్లరికల్, ప్రిలిమినరీ ఎగ్జామ్స్ కోసం అనుభవజ్ఞులైన అధ్యాపకుల ఆధ్వర్యంలో ఉచిత శిక్షణా శిబిరాన్ని ప్రారంభిస్తున్నట్లు ట్రస్టు నిర్వాహకులు మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో ఇంగ్లీష్, అర్థమెటిక్, రీజనింగ్, జీకే తరగతులు ఈ నెల 20 నుంచి ఆగస్టు 31 వరకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. డిగ్రీ అర్హత కలిగి ఆసక్తి గల అభ్యర్థులు అడ్మిషన్ కోసం అమరావతి రోడ్డులోని నగరాలు బాలాజీనగర్ 8వ లైనులోని ట్రస్టులో ఉదయం 9.30నుంచి సాయంత్రం 4.30 గంటల లోపు సంప్రదించి ధరఖాస్తు పూర్తి చేసి 20వ తేది లోపు ట్రస్టుకు అందజేయాలని కోరారు. వివరాలకు 9704789299, 8686215922 నెంబర్లలో సంప్రదించాలని చెప్పారు.

27న సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-ఫిరంగిపురం: ఈ నెల 27వ తేదిన స్థానిక మండల ప్రజా పరిషత్ మీటింగ్ హాలు నందు ఎంపిపి షేక్. షహెలా నర్గీస్ అధ్యక్షతన మండల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై సాధారణ సర్వ సభ్య సమావేశం జరుగుతుందని ఎంపిడిఓ దాసరి అనురాధ బుధవారం తెలిపారు. మండలంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై మండలంలోని వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలతో సమీక్ష సమావేశం జరుగుతుందన్నారు. తప్పక అందరు హాజరు కావాలని ఎంపిడిఓ విజ్ఞప్తి చేశారు.

ఉద్యమ సమ్మె జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తెనాలి : ఏ.పి. విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్టగుల్ కమిటి నిర్వహిస్తున్న ఉద్యమ సమ్మెను జయప్రదం చేయాలని కరపత్రాన్ని బుధవారం తెనాలి గాంధీనగర్ ఏఐటీయుసి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఉద్యోగులు, కార్మికులు ఈ నెల 26వ తేదీన ఉదయం 10గం.లకు విజయవాడలో జరుగు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎపిఇఎస్‌డబ్ల్యూ యూనియన్ రాష్ట్ర అడిషినల్ జనరల్ సెక్రటరి గురుబ్రహ్మం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల, కార్మికుల వేతనాలు చాలా ఎక్కువని కొంతమంది ప్రభుత్వ పెద్దలు, ఉన్నత అధికారులు హేళన చేస్తున్నారని అది వాస్తవం కాదని చెప్పారు. 2018వ సంవత్సరం పిఆర్‌సి గడువు ముగిసి 15 నెలలు దాటినా కొత్తవేతన ఒప్పందంకు యాజమాన్యం సిద్ధపడటం లేదని అన్నారు. కార్మికులు గమనించి ఈ ఉద్యమంలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఎపిసిపిడిసిఎల్ సెక్రటరీ జి.సీతారాం, కమ్యూనికేషన్ యం.శ్రీకాంత్, నాయకులు మహేష్, వెంకటేశ్వరరావు, ప్రవీణ్, శివరాం, పి.వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **ALAPATI SYMALA RAO** (Old Name), S/o. Alapati Veera Venkaiah, R/o. Flat No. 106, Harika Homes, Nalanda Nagar, 2nd Lane, Ring Road, Guntur, A.P. I, declare that I have changed my name as **ALAPATI SYAMALA RAO** (New Name). Hereafter my name is known and called as **ALAPATI SYAMALA RAO**.

CHANGE OF NAME

I, GITABALI GOPALAM, (OLD NAME) W/o.P.GOPICHAND, R/o. D.No.C-28, S.V.N.Colony, Guntur, Guntur District, A.P. Have changed my name as **PARUCHURI GEETHABALI (New Name) W/o.P. GOPI CHAND.** Here after my name known as **PARUCHURI GEETHABALI (New Name) W/o.P.GOPICHAND.**

దస్తావేజులు పోయినవి

మార్లయింట్ గుంటూరు జిల్లా, తాడికొండ మండలం, మోతడక గ్రామ వాస్తవ్యులు డోర్.నెం.5-25, చింతా భద్రయ్య గారి కుమారుడు చింతా నరేంద్ర గారి సంజాయషి పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా ది.13-07-2010న అమరావతి సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయము నందు రిజిస్టర్ కాబడిన ఒరిజినల్ విక్రయ దస్తావేజు నెం.1628/2010ను తీసుకొని మార్లయింట్స్ ది.22-06-2023న ఇంటి దగ్గర నుండి తాడికొండ వస్తుండగా మార్గమధ్యములో పైతెల్పిన దస్తావేజు పోయినది. సదరు విక్రయ దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది అడ్రస్‌కు సంప్రదించగలరు. అట్లుగాక సదరు విక్రయ దస్తావేజు ఉపయోగించి క్రయ, విక్రయాలు గాని, అగ్రిమెంట్లు గాని జరిపిన యెడల అట్టి వారిపై చట్ట పరమైనచర్యలు తీసుకోనబడునని తెలియజేయడమైనది.

షెడ్యులు: గుంటూరు రెవిన్యూ జిల్లా, అమరావతి యిలాకా, తాడికొండ(మం),మోతడక గ్రామ పంచాయతి ఏరియాలో చేరిన మోతడక గ్రామ డి.నెం.134/ఏరు దాఖలా గ్రామ కంఠం, 7 వ వార్డులోని విక్రయాస్తికి **హద్దులు.తూర్పు:** పెనుముచ్చు నాగేశ్వరరావుగారిస్థలం,అ.27లు, **దక్షిణం:** చింతక్రింది వెంకటేశ్వరరావు వగైరాల స్థలం,అ.39లు, **పడమర:**సర్కార్ బజార్.అ.2లు,**ఉత్తరం:**యీ రోజున నేను చింతా రవికుమార్‌కు విక్రయించిన స్థలం.అ.45లు.

శ్రీలం చైతన్య, బుల్లా పూర్ణచంద్ర రావు, న్యాయవాదులు, మంగళగిరి. సెల్: 9346219557

ప్రతి రైతుకు ఎకరాకు రూ.20వేలు ఇవ్వాలి

జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు రంగా రెడ్డి

విశాలాంధ్ర-పొన్నూరు: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం పొన్నూరు నియోజకవర్గ సీపీఐ కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఏపీ ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ఆరేటి రామారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కొల్లి రంగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తరహాలో సాగు చేసే ప్రతి రైతుకు ఎకరాకు 20వేల రూపాయలను ప్రభుత్వం సాగు సహాయం అందించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ విద్యుత్ మోటర్లకు మీటర్లు బిగించే ప్రతిపాదనను విరమించుకోవాలని ఉచిత విద్యుత్ పథకాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు. 60 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు నెలకు పదివేల రూపాయల పెన్షన్ విధానం అందించాలని స్వామినాథన్ కమిషన్ సిఫార్సు మేరకు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 24న గుంటూరు కలెక్టరేట్ వద్ద జరిగే నిరసన దీక్షలు అధిక సంఖ్యలో రైతులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. అలానే ఈనెల 30న విజయవాడ సిద్ధార్థ కళాశాలలో జరిగే రైతు సంఘాల సమన్వయ సమితి సదస్సును జయప్రదం చేయాలని కోరారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జక్కా శ్రీనివాస్ మాట్లాడుతూ గుంటూరు ఛానల్ పర్చూరు వరకు పొడిగించాలని కోరారు. టిడిపి మండల నాయ కుడు బండ్లమూడి బాబురావు మాట్లాడుతూ కోట్లాది రూపాయల ప్రకటనల గుప్పించి రైతులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుందని ఆరోపించారు. సమావేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ నాయకులు జి ఏడుకొండలు, టిడిపి నాయకులు ప్రసాద్ ,ఆరేటి సురేష్, గేయ రచయిత దేవరకొండ శ్రీనివాస్, షేక్ అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

పెయింటర్లకు ప్రాణం పోసిన సీఎం జగన్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పెయింటర్లకు ప్రాణం పోసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందని ఎమ్మెల్సీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి అన్నారు. ఫ్లెక్స్ మిషన్ల రాకతో పనులు లేక పస్తులతో సతమతమవుతున్న పెయింటింగ్ కళాకారుల దీనస్థితిని అర్థం చేసుకుని నగరాల సుందరీకరణ, నాడు-నేడు, స్కూల్స్ వాల్ ఆర్ట్స్ పనుల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వేల మంది పెయింటర్లకు ఉపాధి కల్పించడంతో పాటు వారి జీవితాల్లో వెలుగులు నింపారని ఆయన వెల్లడించారు. 'ది పెయింటింగ్(ఆర్ట్స్) వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లాలోని పెయింటింగ్ కళాకారులు బుధవారం బృందావన్‌గార్డెన్స్‌లోని క్యాంపు కార్యాలయంలో అప్పిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నేతలు మాట్లాడుతూ తమ కుటుంబాలలో సుఖసంతోషాల కాంతులు విరబూయించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. తమ తరుపున సీఎంకు ధన్యవాదాలు తెలియజేయాలని అప్పిరెడ్డిని కోరారు. ఆర్టిస్టు కళాకారులుగా తమను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం తరుపున 10వేల రూపాయలు వచ్చేలా చూడాలని వారు మనవి చేసుకున్నారు. అందుకు సంబంధించిన వినతి పత్రాన్ని సమర్పించారు. అసోసియేషన్ అధ్యక్షుడు విళ్ళ దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి వరికుంట రాజేష్, కోశాధికారి బొల్లవరపు వెంకట రామకోటేశ్వరరావు, గౌరవ సలహాదారులు రాపర్ల వినోద్ చౌదరి ఉన్నారు.

తాత్కాలిక డీఎంహెచ్ఓగా మన్‌మోహన్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : డాక్టర్ చుక్క రత్న మన్‌మోహన్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా (డీఎంహెచ్‌ఓ)తాత్కాలిక బాధ్యతలు మంగళవారం స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది డాక్టర్ రత్న మన్‌మోహన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్.అగ్రహారం నందు ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రానికి కొమ్మూరి శ్రీనివాసరావు, వారి తల్లి సుమతి దేవి పేరుపై 18 ప్లాస్టిక్ కుర్చీలను వితరణగా ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ సుబ్బరాజు, డాక్టర్ లైజీ, సైమన్, సిబ్బంది పాల్గొన్నారు.

రోగులకు పరిశుభ్ర ఆహారాన్ని అందించండి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్)ఆసుపత్రిలో రోగులకు పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ ఆదేశించారు. ఆసుపత్రి వంట గది నుంచి రోగులకు భోజనం అందించేందుకు కారిడార్ వైపు వెళుతున్న భోజన ట్రాలీని ఆయన తనిఖీ చేశారు. రోగులకు ఏమి అందిస్తున్నారు.. ఏయే కూరలు వడ్డిస్తున్నారని వాకబు చేశారు. గోరు చిక్కుడు కూరను రుచి చూసారు...సాంబారు నాణ్యతను పెంచాలని...గుడ్డు, అరటి పండు బాగుందని ఆయన చెప్పారు. ముందుగా డైటిషియన్ సిబ్బందికి డ్రెస్ కోడ్ లేకపోవడంపై ఆయన మండిపడ్డారు. సిబ్బందికి జుట్టు పెరిగిపోవడం చూసి అయన అసంతృప్తి వ్యక్తం చేశారు. రోగులకు భోజనం అందించే విషయంలో సిబ్బంది గ్లౌజ్‌లు వేసుకోవాలని ఆదేశించారు. డైటిషియన్ కూడా డ్రెస్ కోడ్ వేసుకోవాలని అన్నారు.

22న రోప్ స్కిప్పింగ్ పోటీలు

విశాలాంధ్ర-తాడేపల్లి: ఉమ్మడి గుంటూరు జిల్లాల రోప్ స్కిప్పింగ్ జిల్లాస్థాయి పోటీలు జులై 22వ తారీఖున కుంచనపల్లిలోని గీతాంజలి స్కూల్ నందు అండర్ 8,10,12,14,17 బాల బాలికలకు స్కిప్పింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్టు జిల్లా కార్యదర్శి శివ ఒక ప్రకటనలో తెలియజేసారు. జిల్లాస్థాయి ఎంపికలలో ఎన్నికైన వారు జులై 29, 30 తేదీలలో కర్నూల్లో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఎంపికలకు వచ్చే క్రీడాకారులు ఆధార్ కార్డు లేక జనన ధ్రువీకరణ పత్రం తీసుకొని 22వ తారీకు 2:00 గంటలకు గీతాంజలి స్కూల్ నందు పాల్గొనాలని తెలిపారు .వివరాలకు వివరాలకు ఫోన్ నెంబర్ 95812 74742, 7981793772 సంప్రదించవచ్చని తెలిపారు.

కేఎల్‌యూ విద్యార్థికి కాంస్య పతకం

విశాలాంధ్ర-తాడేపల్లి: ఈ నెల14 నుండి 25 వరకు దక్షిణ కొరియాలోని చాంగ్ వోన్లో జరుతుగుతున్న జూనియర్ ప్రపంచ చాంపియన్ షిప్‌లో కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో సిఎస్ఐటి ద్వితీయ సంవత్సరం చదువుతున్న మద్దినేని ఉమామహేష్ అనే విద్యార్థి ఎయిర్ రైఫిల్ షూటింగ్‌లో కాంస్య పతకం సాధించాడు. విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థ సారథివర్మ, ప్రో వైస్ చాన్సలర్ డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ చప్పిడి హనుమంతరావు, క్రీడల అసోసియేట్ డీన్ డాక్టర్ హరికిషోర్, వ్యాయామ అధ్యాపకులు, ఉమామహేష్‌ను అభినందించారు.

బలవంతంగా చెత్తపన్ను వసూళ్లు

విశాలాంధ్ర-తాడేపల్లి: మహనాడు సచివాలయాల పరిధిలో గత వారం రోజుల నుంచి చెత్త పన్ను బలవంతంగా వసూలు చేస్తున్నారు. వార్డు వాలంటీర్లు, శానిటేషన్ సెక్రటరీలు ఇంటింటికి తిరిగి ప్రజల వద్ద నుంచి చెత్త పన్ను వసూలు చేస్తున్నారు. చెత్త పన్ను కట్టకపోతే సంక్షేమ పథకాలు రావని బెదిరింపులకు పాల్పడుతున్నారని మహనాడు ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే అమ్మఒడి డబ్బులు ఎక్కువ మంది లబ్ధిదారులకు బ్యాంక్‌లో పడలేదు. త్వరలో కాపు నేస్తం పథకం కింద డబ్బులు పడాలంటే చెత్త పన్ను విధిగా చెల్లించాలని వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది డిమాండ్ చేస్తున్నట్టు మహనాడు ఇళ్ల వాసులు వాపోతున్నారు. కట్టిన డబ్బులకు కనీసం రసీదు కూడా ఇవ్వడం లేదని, ఈ డబ్బులు మొత్తం ఎక్కడికి పోతున్నాయని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మహనాడులో ఒక క్లస్టర్‌లో అనేక సంవత్సరాలుగా కొన్ని బహుళ అంతస్తుల భవన యజమానుల వద్ద నుంచి మామూళ్లు తీసుకుని ఇంటి పన్నులు వేయకుండా వేలాది రూపాయలు యంటీయంసికి నష్టం చేస్తున్న సచివాలయం సిబ్బంది, చెత్త పన్ను మాత్రం బలవంతంగా వసూలు చేయడం తగదన్నారు. ఇప్పటికైనా బలంగా చెత్త పన్ను వసూలు నిలుపుదల చేయాలని మహనాడు ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

ఫోర్టిఫైడ్ రైస్‌పై అవగాహన

విశాలాంధ్ర-మంగళగిరి : ఫోర్టిఫైడ్ రైస్‌పై మండలంలోని మంగళగిరి ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కాజా గ్రామంలో అవగాహన కల్పించారు. అనిమియను అధిగమించడం కోసం గర్భిణీలు, బాలింతలకు, పిల్లలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం పంపిణీ చేసే ఈ రైస్‌లో ఐరన్, పోలిక్ యాసిడ్, బి12 ఉంటాయని చెప్పారు. ప్రాజెక్ట్ అధికారి ఏ.సులోచన, కె.సరిత, జి.వేణు కుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు, బాలింతలు, గర్భిణీలు, బాలికలు పాల్గొన్నారు.

అంతర్జాతీయ నేర న్యాయస్థానం జోక్యం చేసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మానవత్వానికి ఎక్కడ హాని జరిగినా అంతర్జాతీయ నేర న్యాయస్థానం జోక్యం చేసుకోవాలని న్యాయవాది ఎంవీఎస్ ప్రసాదరావు కోరారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'అంతర్జాతీయ న్యాయ దినోత్సవాన్ని'అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ అంతర్జాతీయ నేర న్యాయస్థానం మరింత సమర్ధవంతంగా పని చేయటానికి సభ్య దేశాలన్నీ కలిసి కట్టుగా పని చేయాలని సూచించారు. మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితులు మితిమీరిన విస్తరణవాదం, నేతల నియంతృత్వం, తిరుగుబాటు మూకల దాష్టీకాల కారణంగా ప్రజలపై ఘోరమైన దమనకాండ కొనసాగుతుందన్నారు. ఏపీ లాయర్ల ఫోరం కన్వీనర్ అవధానుల హరి మాట్లాడుతూ యుద్ధ నేరాలకు బలైన వారికి న్యాయం చేయాలని, జాతి, మతం పేరుతో మనుష్యులపై జరిగే దమన కాండను నిలువరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.రవిబాబు, సింగరయ్య తదితరులు ఉన్నారు.

ఉచితంగా షార్ట్‌హ్యాండ్ బోధన

విశాలాంధ్ర-మంగళగిరి : యనమదల వారి వీధిలో గల జీవీఆర్ ఆచార్యులు అండ్ రఘునాథా చార్య వేదిక్ ట్రస్ట్ కార్యాలయంలో బుధవారం జీటీవీ రమణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ షార్టుహ్యాండ్‌ను ప్రారంభోత్సవం చేశారు. జీఎస్సార్ వరదాచార్యులు(నాని), జి.సింహాద్రి తిరువెంగళ్ నాథ్‌ల బాల్యమిత్రుడు జీటీవీ రమణ జయంతిని పురస్కరించుకుని ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఆయన తనయుడు హనుమంతరావుచే నిర్వహించడం విశేషం. జీవీఆర్ ఆచార్యులు అండ్ రఘునాథా చార్య వేదిక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత ఆరేళ్లుగా అభ్యర్థులకు ఉచితంగా షార్టుహ్యాండ్ బోధన చేస్తున్నారు. ఇక్కడ శిష్యరికం చేసిన 20 మంది వరకు వివిధ ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. వారిలో బిందు భాగ్య, చిన్నా బాబు, రాజేష్, గాయత్రి, భాషా, యశ్వంత్ కుమార్, వెంకటేశ్వరరావు, మౌనిక, అనూష తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో జీవీఆర్ ఆచార్యులు అండ్ రఘునాథాచార్య వేదిక్ ట్రస్ట్ వ్యవస్థాపకులు జీఎస్సార్ వరదాచార్యులు(నాని), నిర్వాహకులు జీఎస్‌టీ నాథ్ పాల్గొన్నారు.

రూ.20లక్షలతో సీసీ రోడ్లకు శంకుస్థాపన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తూర్పు నియోజకవర్గ అభివృద్ధి విషయంలో వెనక్కితగ్గేది లేదని ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా పేర్కొన్నారు. మంగళవారం ఉదయం నియోజకవర్గ పరిధిలోని 8వ వార్డులో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు పర్యవేక్షించారు. అనంతరం 8వ వార్డు క్రిస్టియన్ పేటలో తూర్పు నియోజకవర్గ వైసీపీ మహిళా నాయకురాలు నూరి ఫాతిమాతో కలిసి రూ.20లక్షల వ్యయంతో మూడు సీసీ రోడ్లకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రోడ్డు కాదు కదా కనీసం సైడ్ కాలువలు కూడా వేసిన దాఖలాలు లేవని ఆరోపించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందజేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో 8వార్డు కార్పొరేటరు యిర్రి ధనలక్ష్మి, యిర్రి సాయి, వార్డు ప్రెసిడెంట్ కిషోర్ బాబు, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గులాం రసూల్, ఎలిక శ్రీకాంత్, తోట ఆంజనేయులు, ఎర్రబాబు, బోలామాల రవి, ప్రదీప్, వినోద్, వార్డు కన్వీనర్ సాగర్, వసుమతి, భాను, మాధవి, సాంబ, రణప్రతాప్, గుమ్మా గోపి, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఓలు బాధ్యతగా పని చేయండి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్) ఆసుపత్రి క్యాజువాల్టీకి వచ్చే రోగులను సంబంధిత వార్డుకు వెళ్లే విధంగా సీఎంఓలు బాధ్యత తీసుకోవాలని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. బుధవారం క్యాజువాల్టిని అయన పరిశీలించారు. అత్యవసర కేసుల విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, వార్డుల్లో పడకలు ఖాళీగా ఉన్నాయని తెలిస్తే రోగులను క్యాజువాల్టి నుంచి పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్ట్రెచర్‌పై రోగులు కనిపించకూడదని, రోస్టర్ ప్రకారం సీఎంఓల డ్యూటీ వెయ్యాలని ఆయన సూచించారు. గుండె ఆపరేషన్ వార్డును కూడా పరిశీలించారు. సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ సతీష్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశా సజని, శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది ఉన్నారు.

సేంద్రీయ వ్యసాయంపై దృష్టి పెట్టాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : చిన్న, సన్న కారు రైతులు ప్రకృతి, సేంద్రీయ వ్యవసాయం వైపు మనసు పెట్టాలని, అపరాలు పంటలు వేయాలని రైతులు కవులు రైతులు, మహిళా రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్ట్ డాక్టర్ సుబ్రహ్మణ్యం సూచించారు. బుధవారం లాం ఫారంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో చిన్న, సన్న కారు రైతులకు అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సదస్సుకి డాక్టర్ గంగాదేవి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ రైతులు కౌలు రైతులు ప్రభుత్వం పంట సాగుదారుల చట్టం ద్వారా ఇస్తున్న సీసీఆర్సీ కార్డులు పొంది ప్రభుత్వం ద్వారా వస్తున్న రైతు భరోసా, బ్యాంక్ రుణాలు, ఇన్పుట్ సబ్సిడీ, ఎరువులు, పురుగుమందులు, సబ్సిడీపై పొందేందుకు అవకాశం ఉంటుందని, తద్వారా ఎస్సీ, ఎస్టీ రైతులు, కవులు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఒక్కొక్క రైతుకి రూ.4వేలు విలువ చేసే కందులు సుడోమనాస్ వ్యాప్స్ ట్రికోడెర్మా యూరియా తదితర వాటిని పంపిణీ చేశారు. ఈ సదస్సులో సైంటిస్ట్ డాక్టర్ దీప, డాక్టర్ అర్చన, డాక్టర్ రమణ మూర్తి, డీబీఆర్సీ రీజనల్ కో-ఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప, ఏరియా కో-ఆర్డినేటర్స్ మేడే వెంకటరమణ, గడ్డిపతి కోటి రత్నం మరియు రైతులు పాల్గొన్నారు.

ఉమెన్ చాందీ మృతిపై సంతాపం

విశాలాంధ్ర-మంగళగిరి : సీనియర్ కాంగ్రెస్ నేత, కేరళ మాజీ ముఖ్యమంత్రి ఉమెన్ చాంది మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్ సలీం ఆధ్వర్యంలో జరిగిన సంతాప సభలో ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇన్‌చార్జ్ షేక్ సలీం మాట్లాడుతూ ఉమెన్ చాందీ ఏపీసీసీ పరిశీలకుడిగా కొనసాగుచున్నారు. కేరళ రాష్ట్రంలో 12 సార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి ప్రజల మనసుల్లో కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ పార్టీ సమస్యలు ఉంటే సునాయాసంగా పరిష్కరించిన నేతగా కొనియాడారు. మనమందరం ఆయన అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రేమనిశెట్టి హనుమంతరావు, యేళ్ల రత్న గోపాల్, గోలి సాంబశివరావు, మాణిక్యాల కృష్ణయా, బీఎస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రవి మృతి

విశాలాంధ్ర-తాడికొండ : తాడికొండ మండల పరిషత్ కార్యాలయంలో వెలుగు ప్రాజెక్టులో పనిచేస్తున్న సీసీ పల్లె రవి(45) అనే వ్యక్తి బుధవారం వేకువజామున తుళ్లూరు మండలం పెద్దపరిమి గ్రామంలో గుండెపోటుతో మరణించాడు. రవి 2006లో వెలుగులో సీసీ ఉద్యోగిగా చేరాడు. వట్టిచెరుకూరు, బెల్లంకొండ, మంగళగిరి, తాడేపల్లిలో పనిచేసి గత సంవత్సరం తాడికొండ బదిలీపై వచ్చారు. వేకువ జామున గుండె నొప్పిగా ఉందని కుటుంబీకులకు తెలపటంతో వైద్యుని దగ్గరకు తీసుకువెళ్లారు. నిమిషాల వ్యవధిలోనే కుప్పకూలి మరణించాడు. రవికి భార్య ఇరువురు కుమారులు ఉన్నారు. వైసీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. గుంటూరు పార్లమెంటు పరిధిలో ఉన్న అన్ని మండలాలకు చెందిన వెలుగు ఉద్యోగులు రవికి కన్నీటి వీడ్కోలు పలికారు.

విశాలాంధ్ర
గుంటూరు జిల్లా

రూ.10 వేలు సాగు సాయం అందించాలి

విశాలాంధ్ర-తాడికొండ : తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా ప్రతి రైతుకు రూ.10 వేల సాగు సహాయం అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేసింది. నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ టీడీపీ కార్యాలయంలో బుధవారం వామపక్ష పార్టీలు రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. రైతులు, కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. స్వామినాథన్ కమీషన్ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రెండు ఎకరాల వరకు సాగు చేస్తున్న ప్రతి రైతుకు రూ.20 వేలు సాగు సాయం అందించాలన్నారు. 90 శాతం సబ్సిడీపై ఎరువులు, పురుగుమందులు, విత్తనాలను అందజేయాలని విజ్ఞప్తి చేశారు. తాము అధికారంలోకి వస్తే రైతులు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ప్రధాని మోదీ చెప్పారని నేటికీ అది కార్యరూపం దాల్చలేదని విమర్శించారు. 50 సంవత్సరాలు పైబడిన ప్రతి రైతు, కౌలు రైతుకు నెలకు రూ.10 వేల ఫింఛన్ పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చల శివాజీ, జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కనగాల పూర్ణయ్య, చింతల భాస్కరరావు, ముప్పాళ్ళ సత్యనారాయణ, కోటా రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ గుంటూరులో భాగస్వామ్యం కావాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో గుంటూరు నగరానికి మెరుగైన ర్యాంక్ వచ్చేలా నగరపాలక సంస్థ సంస్థాగతంగా మెరుగైన పారిశుధ్య పనులు చేపడుతుందని, ప్రజలు తమ అభిప్రాయాలను ఆన్ లైన్‌లో ప్రత్యేక యాప్ ద్వారా తెలియచేసి నగరానికి మెరుగైన ర్యాంక్ వచ్చేలా సహకరించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. గుంటూరు నగరానికి మెరుగైన ర్యాంక్ వచ్చేందుకు నగర ప్రజల భాగస్వామ్యం కీలకమని, ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా ప్రజలు నేరుగా mygov platform, swachata app, ss2023 vote for your city app, ss2023 vote for city web ల ద్వారా ఫోన్‌కి వచ్చే ఓటిపిని ఇంటి వద్దకు వచ్చే నగరపాలక సంస్థ వాలంటీర్లు, కార్యదర్శులకు తెలిపి అభిప్రాయాలను తెలియచేయాలని తెలిపారు.

హెల్ప్ ఫౌండేషన్ ఉచిత దంత వైద్య శిబిరం

విశాలాంధ్ర-ఫిరంగిపురం: మండలంలోని తక్కెళ్ళపాడు గ్రామ శివారు గ్రామమైన మందులపాలెంలో పత్తెనపల్లి వారి హెల్ప్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత దంత వైద్య శిబిర కార్యక్రమం జరిగింది. సత్తెనపల్లి నుంచి బాల ఆదిత్య మల్టీ స్పెషాలిటీ దంత వైద్య హాస్పిటల్ నుంచి డా.బాజిబాబు గ్రామంలో 90మందికి వివిధ సమస్యలకు సంబంధించిన దంత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. దంత వైద్య సమస్యలు రాకుండా తగిన సూచనలు సలహాలు అందించారు. కార్యక్రమంలో హెల్ప్‌ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంచెర్ల బుల్లిబాబు, ఆశా కార్యకర్తలు సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా అవగాహన

విశాలాంధ్ర-తెనాలి : డీఎస్పీ ఆదేశాల మేరకు తెనాలి ట్రాఫిక్ పోలీసు వారు రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వీఎఆర్ & ఎస్‌వీఆర్ కాలేజ్ వద్దగల మినీ లారీస్టాండు డ్రైవర్లతో జరిగిన సమావేశంలో వాహనదారులు తమ వాహనాలను ఫిట్నెస్ కోసం ఆర్టీవో ఆఫీస్‌కి వెళ్ళేటప్పుడు టౌన్‌లోకి వెళ్ళకుండా వైకుంఠపురం-చినరావూరు ఐటిఐ కాలేజి మీదుగా స్వరాజ్ టాకీస్, దేవిచౌక్ మీదరుగా వెళ్లాలని, తిరిగి ఆ దారిలోనే రావాలని చెప్పారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ఎక్కువ స్పీడుతో వెళ్లరాదని సూచించారు. టౌన్‌లో వెళ్లేటప్పుడు అవసరమైతే తప్ప హారన్ వేయకూడదని, మల్టీ టోన్డ్ హారన్ ఉపయోగించరాదని అన్నారు. రాత్రి సమయంలో నిద్రమత్తు వలన ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున తమ వాహనాలను జాగ్రత్తగా నడపాలని సూచించారు. మినీ లారీ వారు తమ వాహనాలను పరిమితి మించి అధికలోడు వేయరాదని, దానిపై మనుషులను ఎక్కించ కూడదని చెప్పారు.

ప్రముఖ పసుపు వ్యాపారి మృతి

విశాలాంధ్ర-తెనాలి : ఏఎస్ఎన్ డిగ్రి కాలేజి మాజీ కమిటీ మెంబర్, దుగ్గిరాల మండల ప్రజాపరిషత్ మాజీ ఉపాధ్యక్షులు, దుగ్గిరాల మాజీ సర్పంచ్ జంపాల వెంకట కృష్ణారావు స్వర్గస్థులైనారు. తెనాలి శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ జంపాల వెంకట కృష్ణారావు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ పసుపు వాణిజ్య కేంద్రమైన దుగ్గిరాలలో ప్రముఖ వ్యాపారుల్లో జంపాల వెంకట కృష్ణారావు ఒకరుగా గుర్తింపు పొందారన్నారు. జంపాల మృతికి సంతాపంగా దుగ్గిరాల మార్కెట్ యార్డుకు సెలవు ప్రకటించారు.

గుంటూరు నగరపాలక సంస్థ

'ఇ'-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

ఇ.టి.నెం.51,52/2023-24 **తేది: 19-07-2023**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను "ఇ" ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ విధానము ద్వారా టెండర్లను రిజిష్టరు కాంట్రాక్టుదారుల నుండి కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.apeprocurement.gov.in (procurement market place) వద్ద చూడవచ్చును.

"ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండర్ 51/2023-24

మొత్తం పనుల సంఖ్య	- 03
అంచనా మొత్తం	- రూ.23,90,000/-
టెండరు బిడ్‌లను వేయుటకు ఆఖరు తేది	- 27-07-2023 సా॥ 3:00 గం॥లకు
టెండరు బిడ్‌లను తెరచు తేది	- 27-07-2023 సా॥ 3:15 గం॥లకు

"ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండర్ 52/2023-24

మొత్తం పనుల సంఖ్య	- 04
అంచనా మొత్తం	- రూ. 36,45,000/-
టెండరు బిడ్‌లను వేయుటకు ఆఖరు తేది	- 04-08-2023 సా॥ 3:00 గం॥లకు
టెండరు బిడ్‌లను తెరచు తేది	- 04-08-2023 సా॥ 3:15 గం॥లకు

కమిషనర్,
నగరపాలక సంస్థ, గుంటూరు

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

కాపు నేస్తంకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-నరసరావుపేట : పల్నాడు జిల్లాలో వైఎస్సార్ కాపు నేస్తం కోసం 40 నుంచి 60 ఏళ్లలోపు లబ్ధిదారులు ఈ నెల 22వ తేదీ లోపు సంబంధిత సచివాలయాల్లో దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్ కాపు నేస్తం పథకం కింద ఒక్కో లబ్ధిదారుడికి ప్రభుత్వం రూ.15 వేలు అందజేస్తుందని, ఇప్పటికే జిల్లాలో మూడు విడతల్లో కాపు నేస్తం అందజేశామని, నాలుగో విడత కాపు నేస్తం కోసం కాపు, తెల్లగా, బలిజ, ఒంటరి కులాలకు చెందిన మహిళా లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

ఎస్సై సురేష్ బాధ్యతలు

విశాలాంధ్ర-యడ్లపాడు : యడ్లపాడు పోలీస్‌స్టేషన్ నూతన ఎస్సైగా పి.సురేష్ నియమితులయ్యారు. బుధవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహించిన పైడి రాంబాబు స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీ అయ్యారు. కాగా సురేష్ నకిరేకల్ మండలం నుంచి సాధారణ బదిలీలలో భాగంగా ఇక్కడకు బదిలీపై వచ్చారు.

పత్తి మొలకలు వచ్చాయ్..

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండలంలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు పత్తి విత్తనాలు మొలకలు వచ్చాయి. రైతులు ఆరుగాలం కష్టపడి శ్రమించి సాగు చేస్తున్న పంట పొలాలలో తొలకరి చినుకులకు విత్తనాలు మొలక రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. 40 రోజుల తర్వాత పురుగుమందు వేయాలని అప్పటివరకు వ్యవసాయం, అరక దున్నితే సరిపోతుందని రైతులు తెలిపారు. మండలంలో పత్తి సాగు అధికంగా చేస్తున్నారని వ్యవసాయ అధికారిని శాంతి తెలిపారు.

సంస్మరణ సభకు హాజరుకావాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : పోరాట యోధుడు, కమ్యునిస్టు పార్టీ సీనియర్ నాయకుడు సీఆర్ మోహన్ సంస్మరణ సభ గురువారం నిర్వహించనున్నట్లు సీపీఐ ఏరియా కార్యదర్శి నాగబైరు రామ సుబ్బాయమ్మ తెలిపారు. ఉదయం 10 గంటలకు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించే సంస్మరణ సభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, పల్నాడు జిల్లా సీపీఐ కార్యదర్శి ఎ.మారుతీ వరప్రసాద్, ప్రజానాట్యమండలి కళాకారులు, కుటుంబ సభ్యులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. ప్రజా సంఘాల నాయకులు, సీపీఐ నాయకులు, కార్యకర్తలు, కార్మిక, కర్షక ఇతర అనుబంధ సంఘాలవారు, సీఆర్ అభిమానులు ఈ సంస్మరణ సభకు హాజరుకావాలని కోరారు.

జగన్ పాలనలో రివర్స్ పోలీసింగ్

విశాలాంధ్ర-చిలకలూరిపేట : జగన్ పాలనలో రివర్స్ పోలీసింగ్ జరుగుతోందని... అందుకే బాధితులపైనే కేసులు పెడుతున్నారని మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. నరసరావుపేటలో జరిగిన ఘర్షణలో టీడీపీ నేతలపై హత్యాయత్నం కేసు నమోదు చేయడం దుర్మార్గమని ప్రత్తిపాటి అన్నారు. చిలకలూరిపేటలోని తన నివాసంలో మాట్లాడారు. రాళ్లు, కర్రలతో స్వైరవిహారం చేసి కొట్టినవాళ్లను వదిలేసి బాధితులపైనే కేసులు పెట్టారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ పీనల్ కోడ్‌గా మార్చేశారని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. పోలీసులు పక్షపాతం చూపడం మానకుంటే మూల్యం చెల్లించకతప్పదని హెచ్చరించారు.

నాదెండ్ల ఎస్సైగా బలరామిరెడ్డి

విశాలాంధ్ర-నాదెండ్ల : నాదెండ్ల ఎస్సైగా జె.బలరామిరెడ్డి విధుల్లో చేరారు. ఈయన బొల్లాపల్లి మండలం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ ఎస్సైగా పనిచేస్తున్న ఆవుల భాస్కర్ పల్నాడు జిల్లా స్పెషల్ బ్రాంచ్ బదిలీ అయ్యారు. రూరల్ సీఐ వై.అచ్చయ్యను కలిశారు. శాంతిభద్రతలు, సంఘ విద్రోహ శక్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు.

వెల్ఫేర్ అసిస్టెంట్లుగా శ్రీనివాసరావు, సుజాత

విశాలాంధ్ర-దుర్గి : మండల కేంద్రమైన దుర్గి 1, 2 సచివాలయంల వెల్ఫేర్ అసిస్టెంట్‌లుగా సుజాత, పి.శ్రీనివాసరావులు బుధవారం విధులకు హాజరైనట్లు దుర్గి-1, 2 సచివాలయాల సెక్రటరీ కృష్ణ తెలిపారు. పప్పులేటి శ్రీనివాసరావు మాచర్ల మండలం కంభంపాడు గ్రామ సచివాలయం నుంచి దుర్గికి మారినట్లు తెలిసింది. వెల్ఫేర్ అసిస్టెంట్ సుజాత దుర్గి సచివాలయం-2 నుంచి దుర్గి సచివాలయం-1 వచ్చారు. ఇరువురు తమ నియామక పత్రాలను సెక్రటరీలకు అందజేశారు.

రాష్ట్ర ప్రయోజనాలు గాలికి..

విశాలాంధ్ర-పెదకూరపాడు : ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ పిలుపు మేరకు పెదకూరపాడు మండల పరిధిలోని కాశిపాడు గ్రామంలో బుధవారం యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గంటా గోపి మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితేనే రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలన్నా, రైతులకు రూ.3 లక్షల రుణమాఫీ జరగాలన్నా, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలన్నా, కేంద్రంలో కాంగ్రెస్ రావాలన్నారు. రాష్ట్రంలోని మూడు ప్రాంతీయ పార్టీలు మోదీకి దాసోహమై, రాష్ట్ర ప్రయోజనాలను గాలికొదిలేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు ముప్పేర ఉదయ్ శంకర్, సురేంద్ర, రెబ్బవరపు జాను, గణేష్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా సర్వే పారదర్శకంగా చేపట్టాలి

విశాలాంధ్ర-రెంటచింతల: ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పక్కాగా జాబితా సిద్ధం చేసేందుకు ఈనెల 21 నుంచి ఆగస్టు 21 వరకు నిర్వహించే ఇంటింటా సర్వేను బీఎల్ ఓలు పారదర్శకంగా చేపట్టాలని నియోజకవర్గ ఎన్నికల ప్రత్యేక అధికారి రామచంద్ర మూర్తి తెలిపారు. ఓటర్ల జాబితా పై బీఎల్‌ఓలతో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 21 నుంచి ఆగస్టు 21 వరకు ప్రతి ఇంటికీ బీఎల్‌ఓలు వెళ్లి ఓటర్లు తమ పేర్లు, ఆధార్ నెంబర్లు, ఇంటి పేర్లు తదితర వివరాలు ఓటర్ల జాబితాలో సరిగా ఉన్నాయో లేదో సరి చూసుకోవాలన్నారు.
ఎక్కడైనా అర్హత లేని వారికి ఓట్లు ఉంటే రాజకీయ పార్టీలు ఫిర్యాదులు అందిస్తే అలాంటి ఓట్లను తొలగిస్తామ న్నారు. ఒక వ్యక్తికి రెండు చోట్ల ఓట్లు ఉంటే ఆధారాలతో ఆర్డీవో కార్యాల యంలో అందిస్తే విచారణ జరిపి ఒకచోటే ఓటు హక్కు ఉంచి మరోచోట తొల గిస్తామన్నారు. ఎన్నికల సమయంలో పోలింగ్ ఏజెంట్లను నియమించుకునే రాజకీయ పార్టీలు ఆయా వివరాలను త్వరగా ఇవ్వాల్సి ఉంటుందన్నారు. తహశీల్దార్ కట్టెకోట పుల్లారావు, విఆర్ఓలు, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

బూత్ లెవల్ కన్వీనర్లకు శిక్షణ

విశాలాంధ్ర-పెదకూరపాడు : నియోజవర్గ కేంద్రమైన పెదకూరపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం అమరావతి పెదకూరపాడు మండల మండలాలకు సంబంధించి ఇంటిగ్రేటెడ్ బూతు లెవెల్ కన్వీనర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్లు ఓటర్ లిస్ట్‌పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ముఖ్యంగా 2024 సంబంధించి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలంటే బూత్ కన్వీనర్లు బాధ్యత వహించి ఓటర్ లిస్టు సక్రమంగా ఉన్నాయా లేవా అని చూడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.రామ్ గోపాల్‌రావు, వడ్లమూడి అప్పారావు, వెల్లలచెరువు సురేష్, గోగులపాటి కోటేశ్వరరావు, షేక్ ముంతాజు, మిర్త్రీ మౌలాలి, రఘు, మల్లాది విష్ణు, వెంకటేశ్వర, జానీ తదితరులు పాల్గొన్నారు.

పీడిత ప్రజల హక్కుల కోసం పరితపించిన నేత సీఆర్

నేడు సంస్మరణ సభ హాజరుకానున్న పార్టీ నేతలు

విశాలాంధ్ర-చిలకలూరిపేట : చిలకలూరిపేట ప్రాంతం లోనే కాదు ఉమ్మడి రాష్ట్రంలో సీఆర్‌గా సుప రిచితులైన వ్యక్తి సీఆర్ మోహనరావు. సీనియర్ కమ్యూ నిస్టు యోధుడు అతను. చిలకలూరిపేట సీపీఐ ఏరియా కార్య దర్శిగా పనిచేస్తూ మృతి చెందిన సీఆర్ మోహన్ సంస ర్మణ సభ గురువారం సీపీఐ కార్యాలయంలో నిర్వహించ నున్నారు. సీఆర్ బహుముఖ ప్రజ్ఞాశాలి. పేదలకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించేవారు. ప్రజా పోరాటాలలో కలిసివచ్చే అఖిలపక్ష రాజకీయ పార్టీలకు ఏ ప్రజా పోరా టమైనా ఆయన ముందుండే వారు. జీవితకాలం ప్రజలకోసం పీడిత ప్రజల హక్కుల కోసం పరితపించిన నేతగా ప్రజల హృదయాల్లో ఆయన స్థానం పదిలం. ఒక పనిని మొదలుపెట్టడం గొప్ప కాదు ఆ పని పూర్తయ్యే వరకూ ఎన్ని కష్టాలు, ఇబ్బందులు ఎన్ని వచ్చినా వెన్ను చూపకుండా ముందుకెళ్ళేవారే చరిత్రలో నిలిచిపోతారు. అలా సీఆర్ చరిత్రలో స్థానాన్ని పదిలం చేసుకున్నారు.

విద్యార్థి దశ నుంచే..

పేదల కష్టాలు తీరాలంటే ఎర్రజండా ఒక్కటే మార్గమని నమ్మారు. విద్యార్థి దశ నుంచే కమ్యూనిస్టు పార్టీలో చేరిన ఆయన చివరి వరకు అరుణ పతకాన్ని వదలలేదు. సీఆర్ మోహన్ దిబ్బయ్య, రత్తమ్మలకు 1940లో ప్రకా శం జిల్లా, చిన్నజాగర్లమూడి గ్రామంలో జన్మించారు. తన బాల్యంలోనే చిలకలూరిపేటలో నివాసం ఉంటూ విద్యాభ్యాసం కొనసాగించారు. గుంటూరు హిందూ కళాశాలలో బీఎస్సీ చదువుకొనే రోజులలో రెడ్డి గారి భోజన వసతిశాలలో 'మార్క్సిజం' కమ్యూనిస్టు నాయకుల ద్వారా పరిచయమై ఆ వైపున ఒక దృఢమైన అభి ప్రాయం ఏర్పరచుకొ న్నారు. తర్వాత కాలంలో కళారంగంపై మక్కువతో కళ కళ కోసం, కాసుల కోసం కాదని కళ ద్వారా సమాజంలోని రుగ్మతలను రూపు మాపి, చైతన్యపరచ వచ్చని నమ్మి చిలకలూరిపేట ఏరియాను కళల కాణా చిగా తయారు చేశారు. అనేకమంది ప్రజా కళాకారులను తయారుచేశారు. సినీ కళాకారుడు సి.నాగభూషణం గారి సహచర్యంతో 'రక్త కన్నీరు' నాటకం మన రాష్ట్రంలో 100కుపైగా ప్రదర్శనలిచ్చారు. అందరం బ్రతకాలి నాలో హీరోగా బ్రహ్మాండమైన ప్రదర్శనలు చేసి ప్రజా కళా కారులుగా ఖ్యాతి గడించారు. చిలకలూరిపేటలో కళారం గాలన్నీ ఒక ఉచ్ఛదశకు చేర్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి బాధ్యతలు నిర్వహించారు. వంగపండు రచించిన భూభాగోతం నృత్యనాటకాన్ని కొన్ని వందల ప్రదర్శనలు చేసి ప్రజా కళాకారులుగా ఖ్యాతి గడించారు. చిలకలూరిపేటలో కళారంగాన్ని ఒక ఉచ్ఛదశకు చేర్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి రాష్ట్ర బాధ్యతలు నిర్వహించారు.

కార్మిక ఉద్యమాలకు దిక్సూచి...

సీపీఐ చిలకలూరిపేట ఏరియా కార్యదర్శిగా, జిల్లా కౌన్సి లు, కార్యవర్గం, రాష్ట్ర కౌన్సిలులో సీఆర్ ముఖ్య భూమిక పోషించారు. చిలకలూరిపేటలో మున్సిపల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ)ను స్థాపించి, నో లాస్ నో ప్రాఫిట్ పద్ధతిలో మధ్య దళారులు లేకుండా కార్మికుల జీతభత్యాలు నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ అయ్యే విధంగా రూపొందించారు. మన రాష్ట్రంలో ఏ మున్సిపాలిటీకి లేని ప్రత్యేకత మన చిలకలూరిపేటది. చిలకలూరిపేట మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికుల జీవితాల మెరుగుకు సీఆర్ కృషి చేశారు. గతంలో పారిశుధ్య కార్మికులను వడ్డీ వ్యాపారులు దోపిడికి గురిచేసేవారు. వారి జీతం డబ్బులు చేతికి రాక మునుపే బ్యాంకు పాసుపుస్తకాలు, ఏటీఎం కార్డులు వారి వద్ద ఉంచుకొని నగదు కాజేసేవారు. ఈ పరిస్థితిని గమనించి సీఆర్ వారిలో చైతన్యం కలిగించారు. వడ్డీ వ్యాపారుల వద్ద ఉన్న పాసు పుస్తకాలు, ఏటీఎం కార్డులను ఇప్పించారు. బలమైన భవన నిర్మాణ కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసి సుమారు రూ.2 కోట్ల సంక్షేమ పథకాల ద్వారా కార్మికులకు సహాయం అందించారు. చిలకలూ రిపేటలో కమ్యూనిస్టు పార్టీకి బ్రహ్మాండమైన భవనాన్ని నిర్మించి సభలు, సమావేశాలు జరుపుకొనుటకు మంచి అవకాశం కల్పించారు. అన్యాయానికి, దోపిడీకి వ్యతిరే కంగా ఆయన జీవితపు చరమాంకం వరకు నిక్కచ్చిగా నిలబడ్డాడు. ఆటుపోట్లకు వెరవలేదు. ఆయన జీవితం ఎందరికో ఆదర్శం.. స్ఫూర్తి.

ఏఐటీయూసీ మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-వినుకొండ: ఏరియా ఏఐటీ యూసీ కౌన్సిల్ సమావేశం బుధవారం పట్టణంలోని శివయ్య భవన్లో కారుమంచి మీరావలి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏఐటీయూసీ పల్నాడు జిల్లా కన్వీనర్ కాసా రాంబాబు పాల్గొని మాట్లాడ ుతూ పోరాటాల పురిటిగడ్డ వినుకొండ పట్టణంలో ఆగస్టు 14వ తేదీన ఏఐటీయూసీ పల్నాడు జిల్లా మహాసభలు జరగనున్నాయని 14వ తేదీ ఉదయం 10 గంటలకు భారీ ర్యాలీ అనంతరం బహిరంగ సభ మూడు గంటలకు ప్రతినిధుల సభ జరుగుతాయని ఈ మహాసభలు జయప్రదానికి వినుకొండ ఏరియా ఏఐటీ యూసీ నాయకత్వం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభల్లో జిల్లా రాష్ట్ర నాయకులు పాల్గొంటార న్నారు. ప్రధాని మోదీ కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లుగా విభజన చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. అంతేకాకుండా దేశ సంపదను ఆదానీ అంబానీలకు తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. సమావేశంలో సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై కదంతొక్కాలని అంతేకాకుండా దేశంలో మతోన్మాద శక్తుల ఆగడాలను అరికట్టాలని మత సామరస్యాన్ని కాపాడాలని మోడీ కార్మిక వ్యతిరేక విధానాల పై సమర శంఖం పూరించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో దేశంలో మోడీ జగన్మోహన్ రెడ్డిల నిరంకుశత్వ అరాచక ప్రభుత్వాలు పరిపాలన సాగిస్తున్నాయని ప్రజా సమస్యలను గాలికి వదిలేసి పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను నిత్యావసర సరుకుల ధరలను పెంచుకుంటూ ప్రజల నడ్డి విరుస్తున్నారని రాష్ట్రంలో బస్సు చార్జీలు, కరెంటు చార్జీలు విపరీతంగా పెంచారని ఇంటి పన్ను నీటి పన్ను చెత్త పన్ను వేసి ప్రజ లను ఇబ్బందుల పాలు చేస్తున్నారని ఆయన విమర్శిం చారు. వినుకొండలో జరిగే ఏఐటీయూసీ పల్నాడు జిల్లా మహాసభలను జయప్రదం చేయుటకు కార్మిక వర్గం కృషి చేయాలని ఆయన కోరారు. సమావేశంలో ఏఐటీయూసీ ఏరియా ప్రధాన కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు ఏఐటీయూసీ నాయకులు వందనం సారమ్మ పిన్నబోయిన వెంకటేశ్వర్లు మస్తాన్ వెంకటేశ్వర రెడ్డి దయామణి తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో జిల్లా మొదటి స్థానంలో నిలవాలి

విశాలాంధ్ర-నరసరావుపేట : స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల విషయంలో రాష్ట్రం లో పల్నాడు జిల్లాను ముందు వరసలో ఉండేలా ఐసీడీఎస్ సిబ్బంది పనిచేయా లని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అన్నారు. స్పందన హాలులో బుధవారం సమీక్షా సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐసీడీ ఎస్ పర్యవేక్ష కులు, అంగన్‌వాడీ వర్కర్లు శ్రద్ధతో, క్రమశిక్షణతో పనిచేయలన్నారు. అంగన్‌వాడీ వర్కర్లు, ఆశావర్కర్లు తదితరులు క్షేత్రస్థాయిలో పర్యటించి సంపూర్ణ వివరాలు సేకరించాలన్నారు. రక్తహీనత ఉన్న మహిళలను గుర్తించి వారికి అవసరమైన హాట్ కుక్కుడ్ మీల్స్ అందించాలన్నారు. బరువు తక్కువగా ఉన్న పిల్లలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ అందించాలన్నారు. జిల్లాలో బరువు తక్కువగా ఉన్న పిల్లలు సుమారుగా 2249 మంది ఉన్నారని, అదేవిధంగా ఎదుగుదల తక్కు వుగా ఉన్న పిల్లలు సుమారుగా 3468 మంది ఉన్నారన్నారు, వారికి సకాలములో పోషక ఆహారాన్ని అందించాలన్నారు. ఈ సందర్భంగా నాడు-నేడు కార్యక్రమము క్రింద జిల్లాలు నిర్మాణములో ఉన్న 13 అంగన్‌వాడీ కేంద్రాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. సంబంధిత శాఖల సమన్వయముతో పనులు వేగవంతంగా పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు. జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ వర్కర్ పోస్టులను భర్తీ చేస్తామన్నారు. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై పవర్ పాయింట్ ప్రదర్శనను పరిశీలించారు. ఈ కార్యక్రములో ఐసీడీఎస్ ఏపీఎం ఉమామహేశ్వరీ, వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగ పద్మజా తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జగనన్న సురక్ష

విశాలాంధ్ర-రెంటచింతల : అర్హులై ఉండి ఏ ఒక్కరూ లబ్ధి అందకుండా మిగిలిపోకూడదన్న తపన, తాపత్రయంతో ప్రతి ఇంట్లో ఏ చిన్న సమస్య ఉన్నా దానిని పరిష్కరించాలన్న చిత్తశుద్ధితోనే 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో అమలు చేస్తున్నట్లు ఎంపీపీ దాసరి చౌడేశ్వరి తెలిపారు. మంగళవారం పశర్లపాడు గ్రామంలో ఏర్పాటుచేసిన 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అర్హులై ఉండి ఏ కారణంతోనైనా ఇంకా ఎవరైనా మిగిలిపోతే వారికి కూడా సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతో ఈ 'జగనన్న సురక్ష' ద్వారా ఇంటింటినీ జల్లెడ పట్టనుందని, తద్వారా వారికి లబ్ధి చేకూర్చడంతో పాటు వారికింకేమైనా సర్టిఫికెట్లు(జనన, మరణ, కుల, సీసీఆర్సీ, రేషన్ కార్డు, హౌస్ హోల్డ్ డివిజన్, ఇన్‌కమ్ మొదలైన 11 రకాల ధ్రువీకరణ పత్రాలు) అవసరమైతే సర్వీస్ ఫీజు లేకుండా వాటిని ఉచితంగా అందించనుందని తెలిపారు. తహశీల్దార్ కట్టెకోట పుల్లారావు, ఈఓపీఆర్డీ సీహెచ్ రామచంద్రరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ కొత్త నరేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : ఎన్ఎస్‌పీ కెనాల్స్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ సత్తెనపల్లి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళీధర్‌కి పీడబ్ల్యూడీ వర్క్‌షాప్ అండ్ కెనాల్స్ వర్కర్స్ యూనియన్ కమిటీ ఆధ్వ ర్యంలో సత్తనపల్లి పట్టణంలో డివిజన్ కార్యాలయ ఆవరణలో భోజన విరామ సమయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ కేంద్ర కమిటీ కార్యదర్శి కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ వర్క్ చార్జిడ్ మెయింటెనెన్స్ సిబ్బంది-నెలవారి జీతంతో కూడిన అన్ని రకాల బిల్లులను చెల్లింపు విషయం, నాగార్జునసాగర్ కుడి కాలువ పరిధిలో వర్క్ చార్జిడ్ మెయింటెనెన్స్ సిబ్బంది ఖాళీల భర్తీ చేయుట, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం, సదరు ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎన్ఎంఆర్‌లుగా పనిచేస్తున్న వారిని ఖాళీ పోస్టులలో విద్యార్హతలను బట్టి రెగ్యులర్ చేయుటకు ప్రభుత్వానికి సిఫారసు చేయాలని, వీరికి ప్రతినెలా ఈపీఎఫ్ రికవరి చేయాలని కోరారు. రిటైర్మెంట్ వయస్సును 62 సంవత్సరాలకు పెంచాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా వీరందరిని రెగ్యులర్ చేయాలని యూనియన్ కేంద్ర కార్యదర్శి శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో పీడబ్ల్యూడీ వర్క్ షాప్ అండ్ కెనాల్స్ వర్కర్స్ యూనియన్ సత్తనపల్లి డివిజన్ అధ్యక్షులు కట్ట శంకర్రావు. ఉపాధ్యక్షులు. ఎస్కే జానీ, కె.ఆనంద్, అజయ్ పాల్గొన్నారు.

గిరిజనులకు అటవీ హక్కు పత్రాలు పంపిణీ

విశాలాంధ్ర-బెల్లంకొండ : జగనన్న పాలనలోనే గిరిజనుల కష్టాలు తీరి న్యాయం జరుగుతోందని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. బుధవారం క్రోసూరు పార్టీ కార్యాలయంలో బెల్లంకొండ మండలం వెంకటాయపాలెం గ్రామానికి చెందిన గిరిజనులకు అటవీ హక్కుదారులకి పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు పాసుపుస్తకాలు అందజేశారు. వెంకటాయపాలెం అటవీ ప్రాంతంలో 23 మంది గిరిజనులకు 46 ఎకరాలకు సంబంధించిన పాసుపుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కేవలం మాటలు చెప్పింది తప్ప గిరిజనుల కష్టాలు పట్టించుకోలేదని విమర్శించారు. కానీ జగనన్న గిరిజనుల పాలిట దైవంగా మారారన్నారు. భవిష్యత్తులో బోర్లు వేసుకుని పంటలు పండించుకునేందుకు సహాయం చేస్తామన్నారు. భవిష్యత్తులో జగనన్నను పెద్దమనసుతో దీవించి అండగా నిలవాలని కోరారు.

శిలాఫలకాలు కాదు... పనులు ప్రారంభించండి

విశాలాంధ్ర-బొల్లాపల్లి : వరికపూడిశల ప్రాజెక్టు నిర్మాణా నికి మరోసారి శిలాఫలకం వద్దని నేరుగా పనులు ప్రారంభించాలని ప్రాజెక్టు సాధన సమితి నాయకులు డిమాండ్ చేశారు. వరికపూడిశల సాధనకై బుధవారం బొల్లాపల్లి మండల కేంద్రం తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏపీ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, గిరిజన సంఘం, వరికపూడిశల ప్రాజెక్టు సాధన సమితి ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు బొల్లాపల్లి మండలంలోని అనేక గ్రామాల నుంచి రైతులు వ్యవసాయ కూలీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాల్, వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు లక్ష్మీశ్వర్ రెడ్డి, గిరిజన సంఘం నాయకులు వి.కోట నాయక్, సాధన సమితి నాయకులు రూబిన్, భూక్య రాంజీ తదితర నాయకులు మాట్లాడారు. పల్నాడు ప్రాంతంలోని వెల్దుర్తి, దుర్గి, బొల్లాపల్లి మండలాలతో పాటు ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలంలోని సుమారు లక్షకు పైగా ఎక రాలకు సాగునీరు ఆయా గ్రామాలకు శాశ్వత తాగునీరు అందించే వరికపూడిశల ప్రాజెక్టు సాధనకై 40 ఏళ్లకు పైగా ఈ ప్రాంత ప్రజలు పోరాటం చేస్తుంటే పాలకులు ఎన్నికల ముందు ఓట్ల కోసం వాగ్దానాలు చేసి గద్దెనెక్కాక వరికపూడిశల ప్రాజెక్టును మరిచి ప్రజలను మోసం చేస్తూనే ఉన్నారని అన్నారు. నాడు చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డిలు ముఖ్యమంత్రి హోదాలలో వరికపూడిసెల నిర్మాణానికి శిలాఫలకాలతో శంకుస్థాపనలు చేశారే తప్ప ప్రాజెక్ట్ ఆచరణకు నోచుకోలేదన్నారు. గత టీడీపీ ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణానికి అధికారికంగా రూ.320 కోట్లు నిధులు కేటాయించింది తప్ప పనులు ప్రారంభించలేదన్నారు. ఎన్నికల ముందు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే వరికపూడిశల చేపడతానని హామీ ఇచ్చి నాలుగేళ్లు అటవీ, పర్యావరణ శాఖల అనుమతుల పేరుతో పబ్బం గడిపారని అన్నారు. తిరిగి ఎన్నికలు ముంచుకురావడంతో అధికార పార్టీ నేతలకు వరికపూ డిశల గుర్తుకొచ్చిందని, అటవీ పర్యావరణం వన్యప్రా ణుల సంరక్షణ శాఖల నుంచి అనుమతులు వచ్చా యంటూ బూటకపు ప్రచారాలు చేయడం దుర్మార్గమ న్నారు. అన్ని అనుమతులతో పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కె.హనుమంత్ రెడ్డి, సీపీఐ నాయకులు వెంకటేశ్వర్లు, జనసేన నాయకులు హనుమాన్ నాయక్, బీఎస్పీ నాయ కులు మన్నయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం వరికపూడిశల సాధన సమితిని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. వరికపూడిశల సాధన సమితి నూతనంగా ఏర్పడింది. గౌరవ అధ్యక్షులుగా దామెర వెంకటరమణా రావు, అధ్యక్షులు భూక్యరాంజీ నాయక్, ప్రధాన కార్య దర్శి మేడం లక్కిరెడ్డి, ఉపాధ్యక్షులు పులిమర్ల రూబెన్, సహాయ కార్యదర్శి వి.కోట నాయక్, కోశాధికారి అట్లూరి గాలిరెడ్డి మరో 70 మంది సభ్యులతో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వైసీపీ కోడ్ అమలు చేస్తున్న ఎస్పీ: జీవీ

విశాలాంధ్ర-నరసరావుపేట : జిల్లాలో ఎస్పీ రవి శంకర్ రెడ్డి ఐపీఎస్ కోడ్ అమలు చేయకుండా వైసీపీ కోడ్ అమలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, జిల్లా టీడీపీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు అన్నారు. కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో జీవీ మాట్లా డుతూ నరసరావుపేటలో జరిగిన ఘర్షణలో పోలీసులు 19 మంది టీడీపీ వర్గీయులపై హత్యాయత్నం కేసులు నమోదు చేశారని, వైసీపీ నేతలపై స్టేషన్ బెయిల్ కేసులు పెట్టారని అన్నారు. బాధితులపైనే తిరిగి కేసులు పెట్టడం సిగ్గుచేటని, వైసీపీ కోసం పనిచేయాలని పోలీసులు అను కుంటే ఉద్యోగాలకు రాజీనామా చేసి వైసీపీ సభ్యత్వం తీసుకుని పనిచేయండని సూచించారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఏ సెక్షన్‌లు పెట్టమంటే పోలీసులు వెంటనే అదే సెక్షన్‌తో కేసులు పెడు తున్నారని, నరసరావుపేటలో ఐపీ పెట్టిన వాళ్లంతా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అను చరులను ఆశ్రయిస్తున్నారని అన్నారు. పట్టణంలో జరిగిన దాడుల ఘటనా స్థలంలో ఎమ్మెల్యే ఉన్నా ఆయన మీద చిన్న కేసు కూడా ఎందుకు నమోదు చేయలేదని, కర్రలు, రాళ్లతో వైసీపీ నేతలు బీభత్సం సృష్టిస్తే.. పోలీసులు అక్కడే ఉండి ఎందుకు అడ్డుకోలేకపోయారని ప్రశ్నిం చారు. బాధితులపైనే మర్డర్ కేసులు పెట్టడం విడ్డురంగా ఉందన్నారు. మాచర్లలో టీడీపీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే అనుచరులు తలబెడితే వారిపై చిన్న కేసులు పెట్టిన చరిత్ర పోలీసులదని, కారంపూడి టీడీపీ మండల అధ్యక్షుడుపై దాడి జరిగితే తిరిగి వాళ్లపై హత్యాయత్నం కేసు పెట్టారని పల్నాడులో ఎమ్మెల్యేలు ఏమి చెబితే అదే ఎస్పీ చేస్తున్నారని జీవీ ఆరోపించారు. లా అండ్ ఆర్డర్‌లో పోలీసులు పూర్తిగా విఫలం చెందారని అన్నారు. వైసీపీ శ్రేణుల దాడిలో గాయపడిన టీడీపీ వర్గీయులను జీవీ ఆంజనేయులు పరామర్శించారు. మా వాళ్లకు న్యాయం జరిగే వరకూ తమ పోరాటం ఉంటుందని, అవసరమైతే ప్రైవేటు కేసులు పెడతామని అన్నారు. నరసరావుపేట దాడిపై త్వరలో ఐజీని కలుస్తామని అన్నారు.

మహాధర్నా విజయవంతం చేయండి

విశాలాంధ్ర-మాచర్ల : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఆగస్టు 9న దేశవ్యాప్తంగా జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి మిద్దెపోగు బాబురావు కోరారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పించి కార్మిక వ్యవస్థను బలపరచాల్సిన ప్రభుత్వాలు ఆ దిశలో కనబడటం లేదన్నారు. ఉన్న అరకొర పరిశ్రమలను కూడా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టటం దుర్మార్గమని అన్నారు. ఎంతోమంది కార్మికుల ప్రాణ త్యాగాల ఫలితంగా సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను అమ్మ కానికి పెట్టడం సహించరానిదన్నారు. ఎన్నో ఏళ్ల ఉద్యమాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మిక వ్యవస్థను నిర్వీర్యపరిచేలా ప్రభుత్వాలు పూనుకోవడంలో అర్థం లేద న్నారు. హక్కుల సాధనకు కార్మికులంతా ఏకం కావాలని, పాలకులకు కనువిప్పు కలిగేలా కార్మికులు, అభిమానులు, ప్రజాసంఘాల నాయకులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నర్సరీ నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-కారంపూడి : నర్సరీ యజమానులు నర్సరీ చట్టం నిబంధనలు తప్పని సరిగా పాటించాలని ఉద్యాన శాఖాధికారి వై.మోహన్ తెలిపారు. బుధవారం పేట సన్నగండ్ల, ఒప్పిచర్ల, పెద్ద కొదమ గుండ్ల, కారంపూడి గ్రామాల్లో ఉన్న షెడ్ నెట్ నర్సరీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనలు పాటించని నర్సరీ యజమాను దారులకి నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సరీ నిర్వాహకులు నర్సరీ చట్టం 2010 ప్రకారం నర్సరీ లైసెన్స్, రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. నర్సరీ లైసెన్స్ కోసం షెడ్ నెట్ చుట్టూ 8 నుంచి 14 అడుగుల ఎత్తు వరకు ఇన్సెక్ట్ ప్రూఫ్ నెట్టుతో రక్షణ కల్పించాలన్నారు. షెడ్ నెట్ హౌస్‌లో డబుల్ డోర్ సిస్టం కలిగి ఉండాలన్నారు. మిరప విత్తనాలను పోట్రేలలో నాటి వాటిని ఎత్త యిన మడులపై అమర్చాలన్నారు. పోట్రేలలో శుద్ధి చేసిన కోకో పీట్ మాత్రమే వాడాలన్నారు. రైతులకు నాసిరకం నారు అందిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీహెచ్ఏ షాలెం చక్ర వర్తి, షేక్ రజియా, షేక్ హజరా, వెంకటేశ్వర నాయక్, నర్సరీ యజ మానుదారులు శివకృష్ణ, తన్నీరు వెంకటేశ్వర్లు, చిరుమామిళ్ల సుబ్బా రావు, అంకమ్మరావు, సీతారామరెడ్డి, రాధాకృష్ణ, రాంబాబు పాల్గొన్నారు.

గడప గడపకు ప్రభుత్వ ఫలాలు

విశాలాంధ్ర-పెదకూరపాడు : గడప గడపకు మన ప్రభు త్వం కార్యక్రమం పూర్తైన గ్రామాలకు వాటి ఫలితాలు అందుతున్నాయని శాసన సభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. తమ్మవరం గ్రామంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా వచ్చిన నిధులతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రెయిన్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం పూర్తైన గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వం సచివాలయానికి రూ.20 లక్షల చొప్పున అందజేస్తుందని తెలిపారు. వాటితో గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. నియోజకవర్గంలో సుమారు 95 శాతానికి పైగా కార్యక్రమం పూర్తైందని చెప్పారు. ఈ కార్యకమంలో క్రోసూరు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ఈదా సాంబిరెడ్డి, ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య, సర్పం చుల సంఘం అధ్యక్షులు మాగులూరి అనిల్ కుమార్, మండల వైసీపీ కన్వీనర్ షేక్ మస్తాన్ షరీఫ్, జిల్లా నాయకులు బచ్చు హనుమంతరావు, ఎంపీటీసీ సాంబశివరావు, సర్పంచి కేలం సుబ్బారావు, కేలం హనుమం తరావు, ఎస్కే బాజీ, సుభాని, భక్తుల రాజేంద్ర బాబు, కె.శోభన్ బాబు, డీలర్ ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, గాంధీ రాజు పాల్గొన్నారు.

జీవీ ఆరోపణలకు ఎమ్మెల్యే ఖండన

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీవి ఆంజనేయులు విలేకరుల సమావేశంలో తనపై చేసిన ఆరోపణలను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఖండించారు. ఎమ్మెల్యే బుధవారం తమ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు తప్పులు చేస్తూ తమ పార్టీ నాయకులపై, తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. టిడిపి నాయకుడు చల్లా సుబ్బారావు పట్టణంలోని జడ శ్రీనివాసరావు కుటుంబానికి చెందిన ఇంటిని ఆక్రమించుకొని, ఆ ఇంట్లో అసాంఘిక కార్యక్రమాలు చేస్తున్నారని, అవి అడ్డుకునేందుకు వెళ్లిన వైసిపి నాయకులపై మొదట చల్ల సుబ్బారావు, టిడిపి ఇంచార్జ్ డాక్టర్ అరవింద బాబు కర్రలతో దాడికి దిగారని, ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో, టీవీల్లో ప్రసారం అయ్యాయని ఎమ్మెల్యే అన్నారు. పట్టణంలో జరిగిన ఘర్షణలో సమయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించక పోయి ఉంటే టిడిపి నాయకులు క్షేమంగా ఇళ్లకు వెళ్లేవారు కాదని అన్నారు. పోలీసులు వచ్చి లాఠీచార్జి చేసిన తర్వాత తాను వెళ్లి వైసిపి కార్యకర్తలను తమ ఆఫీసుకు తీసుకెళ్లాలని అన్నారు.

మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి: ఎస్పీ

విశాలాంధ్ర-నరసరావుపేట: పలు సమస్యలతో పోలీస్ స్టేషన్‌లను ఆశ్రయించే బాధితులతో అధికారులు మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారి సమస్యలను ఓపికగా విని, సత్వరం పరిష్కరించాలని జిల్లా ఎస్పి రవిశంకర్ రెడ్డి సూచించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో బుధవారం జిల్లాలోని పోలీసు అధికారులతో ఎస్పీ రవి శంకర్ రెడ్డి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. స్పందన అర్జీలు, పోస్కో కేసులు, గ్రేవ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, చీటింగ్ కేసులు, 174 సిఆర్ పీసీ కేసులు, మిస్సింగ్ కేసులు, గంజాయి, నాటుసారా ల కట్టడికి తీసుకోవలసిన చర్యల గురించి సమీక్షించారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ మహిళలు, బాలికలు, చిన్నారుల ఫిర్యాదులు అందిన వెంటనే ప్రతిస్పందించి తగు చర్యలు తీసుకోవాలని, వారికి సంబంధించిన కేసుల విచారణ సమయంలో తప్పనిసరిగా మహిళా పోలీస్ అధికారి గాని సిబ్బంది గాని ఉండేటట్లుగా చూసుకోవాలని సూచించారు. 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమా నికి వచ్చే ఫిర్యాదు లను నిర్దిష్ట సమయం లోగా చర్యలు చేపట్టి, పోర్టల్‌లో డాక్యు మెంట్లను అప్లోడ్ చేయాలన్నారు. పోక్సో కేసులు, మహిళలపై జరిగే నేరాలు, రోడ్డు ప్రమాదాలు, ప్రాపర్టీ కేసులు, మిస్సింగ్ కేసులు మొదలైన కేసుల దర్యాప్తు త్వరిత గతిన పూర్తి చేయా లన్నారు. సమావేశ ంలో ఏఆర్ అదనపు ఎస్పి డి.రామచంద్ర రాజు, క్రైమ్ అదనపు ఎస్పి చంద్రశేఖర్, ఏఆర్‌డిఎస్పి చిన్ని కృష్ణ, డీఎస్పీలు కె.వి మహేష్, బి.ఆదినారాయణ, పల్లపు రాజు, తదిత రులు పాల్గొన్నారు.

ప్రకటన

మా క్లయింటు పల్నాడు జిల్లా, నూజెండ్ల మండలం, పమిడిపాడు గ్రామ కాపురస్తురాలు **గంగినేని వెంకటేశ్వర్లు గారి భార్య సుబ్బులు** అందించిన సమాచారము ప్రకారము యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నా క్లయింటు బ్రాహ్మణపల్లి గ్రామ పరిధిలో సర్వే. **నెం.283/3, 301 లలో 170.6 చ.గల ఖాళీ స్థలమును ది.02-07-2001న సజ్జా బాలగంగాధరరావు** వలన విక్రయ దస్తావేజు ద్వారా పొంది వినుకొండ ఎస్.ఆర్.ఒ.లో **ద.నెం.3052/2001**గా రిజిష్టరు చేయించుకొనియున్నారు. **ది.17-07-2023**న నా క్లయింటు తన ఇంటి వద్ద నుండి ఆటోలో వినుకొండ పట్టణంకు వస్తూ ఉండగా సదరు ఒరిజినల్ **ద.నెం.3052/2001**ను పోగొట్టుకొని యున్నారు. చుట్టు ప్రక్కల ఎంత వెతికినను సదరు దస్తావేజు దొరికియుండలేదు.

కావున యావన్మందికి తెలియజేసనది ఏమనగా పై ఒరిజినల్ **ద.నెం.3052/2001** ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రసుకి అందజేయవలసినదిగా కోరడమైనది.

యలవర్తి శ్రీనివాసరావు, బి.కాం, బి.ఎల్.,
న్యాయవాది
ఇండియన్ బ్యాంక్ వెనుక, కొత్తపేట,
వినుకొండ టౌన్, గుంటూరు జిల్లా.
సెల్ : 9440835056

స్థలం: వినుకొండ
తేది: 18-07-2023

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

జర్నలిస్ట్ ధనుంజయకు రోటరీ చేయూత

విశాలాంధ్ర-పర్చూరు: పర్చూరుకు చెందిన కట్టమూడి ధనుంజయ పబ్లిక్ వెబ్, వేటూ న్యూస్ రిపోర్టర్‌గా పనిచేస్తు న్నారు. ఇటీవల హృద్రోగ సమ స్య ఏర్పడటంతో గుంటూరు ప్రైవేటు వైద్యశాలలో శస్త్రచికిత్స జరిగింది. బుధవారం రోటరీ అధ్యక్షులు నాగభైరు శ్రీనివాసరావు ప్రతినిధుల సహకారంతో ధనుంజయను పరామర్శించి పండ్లను అందించి రూ.10 వేల ఆర్థిక సహకారం అందించారు. వారిని పర్చూరు జర్నలిస్టులతో పాటు ధనుంజయ ధన్యవాదాలు తెలియచేశారు. రోటరీ ప్రతినిధులు కోటా శ్రీనివాసరావు, పాబోలు వెంకన్న ఉన్నారు.

ఎంఈఓ సత్యనారాయణ బాధ్యతలు

విశాలాంధ్ర-పర్చూరు: కారంచేడు మండల విద్యాధికారి ఎంవీ సత్యనారాయణ పర్చూరు ఎంఈఓగా అదనపు బాధ్యతలను బుధవారం స్వీకరించారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయటం, నాణ్యమైన విద్యను అందించటం, విద్యార్థులకు సకాలంలో ప్రభుత్వ పథకాలను అందించేలా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఎంఈఓలు వెంకటరామయ్య, మొలబంటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ఈదర రాజశేఖర్, గనిపిశెట్టి గోవిందరావు, బొప్పూడి ప్రసాద్‌బాబు, కృష్ణంశెట్టి శ్రీనివాసరావు, టి.శ్రీనివాసరావు, బ్రహ్మయ్య, శోభన్‌బాబు, సీఆర్‌పీలు ఉపాసి సాయి, బండి సాంబ్రాజ్యలక్ష్మి, బిరుదు కోటేశ్వరరావు, ఉమామహేశ్వరరావు సన్మానించి అభినందనలు తెలిపారు.

గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేయాలి

విశాలాంధ్ర-పర్చూరు: అడు సుమల్లి గిరిజన ఆవాస ప్రాంతా లను అభివృద్ధి చేయాలని బీఎస్పీ నాయకులు గేరా స్వరాజ్ తెలిపారు. గిరిజన తండా వాసుల ప్రాంతంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, 70 ఏళ్ళ నుండి తండా వాసులు సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తండా వాసులతో కలిసి తహశీల్దార్ కె.సంధ్యశ్రీకి వినతిపత్రంను అందించారు. తహశీల్దార్ సమస్యలపై సానుకూలంగా స్పందించారని స్వరాజ్ తెలిపారు. వీరివెంట గోపీనాయక్, పేక్లనాయక్, సురేష్‌నాయక్, వెంకీనాయక్, బాబు నాయక్, వెంకటేశ్వరనాయక్, బాలకృష్ణనాయక్ ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

విశాలాంధ్ర-పర్చూరు: ప్రజా సమస్యల పరిష్కా రమే ధ్యేయంగా జగనన్న సురక్ష పథకం దోహదప డుతుందని తహశీల్దార్ సంధ్యశ్రీ, ఎంపిడిఓ ప్రద్యున్నకుమార్ తెలిపారు. బుధవారం పర్చూరు, ఇనగల్లులో గ్రామసభలు జరిగాయి. సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ప్రత్యేక అధికారిగా డీఎంఅండ్‌హెచ్ఓ విజయమ్మ, ఏడీఏ శ్రీనివాసరావు, ఈఓఆర్డీ గౌస్ మొహిద్దీన్ ఆలీ, డీటీ నాగలక్ష్మి, సర్పంచ్ మల్లా అంజమ్మ, నరిశెట్టి విపిన్‌బాబు, జేసీఓ ముప్పాళ్ళ రాఘవయ్య, కార్యదర్శులు, విఆర్ఓలు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

పోలింగ్ బూత్ పరిశీలించిన తహశీల్దార్

విశాలాంధ్ర - యద్దనపూడి : ప్రాథమిక పాఠశాల లోని పోలింగ్ బూత్‌ను తహసి ల్దార్ వెంకటరెడ్డి పరిశీలించారు. కరెంటు సౌకర్యం, ర్యాంపు సౌకర్యం, గదులు తదితర సౌకర్యాలను పరిశిలించారు. పోలింగ్ స్టేషన్‌లలో తప్పనిసరిగా ర్యాంప్ సౌకర్యం ఉండాలని లేని చోట వెంటనే ర్యాంపులను ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావి శ్రీనివాసరావు పాఠశాలలోని సౌఖర్యాల గురించి తహశీల్దార్‌కు తెలిపారు.

మహిళలపై అరాచకాలు
అరికట్టడంలో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర- పర్చూరు : రాష్ట్రంలో మహిళలపై పెచ్చురిల్లిన అరాచకాలు, దాడులను నిరసిస్తూ బుధవారం తెలుగు మహిళా ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు తొలుత పర్చూరులోని అద్దంకి నాంచారమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలని అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి బొమ్మల సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. తెలుగు మహిళా పర్చూరు నియోజకవర్గ అధ్యక్షురాలు జరుగుల సంధ్య మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించడంలో వైసీపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. 2024లో ఎలాగో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాదని, రాష్ట్ర ప్రజలకు ఎటువంటి కీడుచేయకుండా జగన్మోహన్ కి సత్ప్రవర్తనలతో కూడిన మంచి బుద్దిని ప్రసాదించాలని అమ్మవారిని కోరారు. ఆంధ్రప్రదేశ్ లో గత నాలుగేళ్లలో రోజు రోజుకి మహిళాలపై జరుగుతున్న దాడులు పెరుగుతున్నాయరు.రాష్ట్రంలో దిశా చట్టం ఎక్కడ పనిచేసిందని వైసీపీ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ప్రతీ 8 గంటలకు ఒక మహిళపై అత్యాచారం, రాష్ట్రంలో రోజుకు 50 మంది మహిళలపై దాడులు జరుగుతున్నాయన్నారు. తెలుగుదేశం పార్టీ 2024లో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తారని, మహిళలకు ప్రత్యేక చట్టం తీసుకువస్తాం అన్నారు. నారా చంద్రబాబు నాయుడుని మరల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం, ప్రజలు బాగుంటారని మహిళలందరూ కూడా ముక్తకంఠంతో కోరుకుంటున్నారని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పర్చూరు నియోజకవర్గప్రధాన కార్యదర్శి జయమ్మ, పార్లమెంట్ అధికార ప్రతినిధులు రావిపాటి సంధ్య, రాధా, మహిళా నేతలు బత్తుల కృష్ణవేణి, సరస్వతి, రాజ్యలక్ష్మి, అంజమ్మ,నాగుల పాలెం సర్పంచ్ దాసి సుధారాణి, రాపూరి చంచమ్మ, మండల అధ్యక్షులు రంగయ్య చౌదరి, కొరిటాల సురేష్, అగ్నిగుండాల వెంకటకృష్ణ, ఆకుల శ్రీనివాసరావు, తెలుగు యువత అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఫరూక్, దేవతోటి నాగరాజు, రామకృష్ణ, మల్లికార్జునరావు, కొండ్రగంటి శివ, శ్రీరామ్ సుబ్బారావు, సాంబయ్య, దొరబాబు, సురేష్ పాల్గొన్నారు.

ఆమె.. అంతే..!

- గ్రూపులు కట్టటం...వివక్ష చూపటం
- అక్రమార్జనకు అడ్డదారులు.. సహకరిస్తున్న సిబ్బంది
- గురుకులంలో మహిళా ప్రిన్సిపాల్ లీలలు

విశాలాంధ్ర - రేపల్లె : గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్. కారంపూడిలో పనిచేస్తున్నప్పుడు నాడు-నేడు పనుల్లో అవకతవకల ఆరోపణలు ఎదుర్కొని సస్పెండ్ అయ్యారు. ఈ కేసులకు సంబంధించిన విచారణ పూర్తి కాలేదు. సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున చొరవతో నిబంధనలకు విరుద్ధంగా నిజాంపట్నం బాలుర గురుకుల పాఠశాలలో పోస్టింగ్ తెచ్చుకున్నారు. అక్కడ నుండి రేపల్లె బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

మాటకు ముందు అంబేద్కర్, మాటకు వెనుక నాగార్జున ఇది అమ్మగారి మాటల గారడీ. ఏది అడిగినా నేను అంబేద్కర్ వాదిని ఆయన మీద ప్రమాణం అంటూ సమాధానం దాటవేస్తుంది. తన మాటకు ఎదురు చెప్పినా, తాను చేసే అక్రమాలకు సహకరించక పోయినా ఆమె వేధింపులు భరించాల్సిందే. అమ్మగారిని ఎవరైనా ప్రశ్నిస్తే అమ్మ కాస్త అమ్మోరుగా మారి పెద్ద పెద్దగా అరుస్తూ, ఎర్రి కేకలతో పెద్దగా ఏడుస్తూ విచిత్రమైన ఆగ్రహంతో ఊగిపోతుందని చెప్తున్నారు. అంతటితో ఆగకుండా అన్నకు చెప్పి మీ అంతు చూస్తానంటూ తీవ్ర పదజాలంతో హెచ్చరిస్తుందట. ఈమెలోని నవరసాల కళమాతల్లికి భయపడిన సిబ్బంది ఎవరికి వారు ఎందుకొచ్చిన గొడవ అంటూ దిన దిన గండంగా గడుపుతున్నారు. సదరు మహిళ ప్రిన్సిపాల్ ఎక్కడ విధులు నిర్వహించినా అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. తన సొంత సామాజికవర్గానికి చెందిన ఉద్యోగులతో కోటరీని ఏర్పాటు చేసుకుని ఇతర సామాజికవర్గాలకు చెందిన ఉద్యోగులను వేధిస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాఠశాలలో ఏజెన్సీల కింద పని చేస్తున్న సెక్యూరిటీ సిబ్బంది, స్వీపర్లు, స్కెవేంజర్లు, వంట పనివారు, కాంట్రాక్టు ఉద్యోగులను, విద్యార్థులను టార్గెట్ చేసి అక్రమార్జనకు అడ్డదారులు వెతుకుతుందనేది తీవ్ర చర్చనీయాంశం అయింది. తన వర్గం వారు అయితే ఫర్వాలేదు కానీ వేరే వారు అయితే మాత్రం వారిపై అనేక నిందలు మోపి, ఏజెన్సీల వారికి ఫిర్యాదు చేసి కొత్తవారిని పెట్టాలని తీవ్ర స్థాయిలో వత్తిడి చేస్తుందని సదరు ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. గతంలో సెక్యూరీటి వారిని పంపించి వారి స్థానంలో లక్షా ఏభై వేలు తీసుకుని వేరే వారిని పెట్టటంతో గందరగోళం ఏర్పడిందని చెప్తున్నారు. రాజకీయ నాయకులు, పెద్దలు జోక్యంతో మరలా పాత వారినే అతికష్టం మీద తీసుకుందని చర్చ బాధిత వర్గాల్లో జరుగుతుంది. కొత్తగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న హాస్టల్ వార్డెన్ ను పిలిచి స్కూల్ మైంటైన్ ఖర్చుల నిమిత్తం నెలకు రూ.15000 హాస్టల్ మెస్ నుండి మిగిల్చి ఇవ్వాలని ఆదేశించిందని సదరు మహిళ వార్డెన్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది. అప్పటినుండి ప్రిన్సిపాల్, వార్డెన్ పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని సిబ్బంది బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ప్రిన్సిపాల్ వేధింపులు భరించలేక ఏజన్సీల కింద పనిచేస్తున్న ఉద్యోగులు సదరు మహిళ వార్డెన్ అనేక పర్యాయాలు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావుకు మొరపెట్టుకున్న సందర్భాలు ఉన్నాయి. ఇటు ఉద్యోగులు, అటు విద్యార్థుల తల్లిదండ్రులు, సదరు ప్రిన్సిపాల్ పై పదే పదే ఫిర్యాదులు చేస్తుండటంతో ఎంపీ మోపిదేవి వెంకటరమణ రావు అసహనం వ్యక్తం చేశారనే వినికిడి పార్టీ వర్గాల్లో ఉంది. ఇది ఇలా ఉంటే అడ్మిషన్లలో కూడా తన సొంత సామాజిక వర్గం వారికి ప్రాధాన్యత ఇస్తుందనే ఆరోపణలు ఉన్నాయి. హాస్టల్లో టాయిలెట్ల నిర్వహణకు ప్రభుత్వం ప్రతి స్కూలుకి ఇద్దరిని ఏర్పాటు చేసి ఒక్కొక్కరికి రూ.6000 జీతం వారి అకౌంట్ లో జమచేస్తుంది. ఇది తెలుసుకున్న ప్రిన్సిపాల్ తనకు అనుకూలంగా ఉన్న పి.దివ్య, ఏ.పద్మ పేర్లను అకౌంట్ నంబర్లను ఎంఈఓ కార్యాలయంలో ఇచ్చి, గత ఆరు నెలలుగా వారి నుండి రూ.12000 తీసుకుంటుందని చెప్పారు. అయితే సదరు దివ్య, పద్మ పేర్లు అటు ఏజెన్సీలోను, ఇటు ఎం ఈ ఓ జాబితాలో ఉన్నాయి. టాయిలెట్లు శుభ్రపరిచేందుకు ఉన్న ఇద్దరు మహిళలను తీసి వేసిందని వారి కుటుంబసభ్యులు తెలిపారు. ప్రస్తుతం పాఠశాలలో మోటార్ చెడిపోయి వారాలు గడుస్తున్నా పట్టించుకోలేదని విద్యార్థులు వాపోతున్నారు. నీళ్లు లేక టాయిలెట్లు శుభ్రం చేయకపోవడంతో బాలికలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అధికారులు స్పందించి సదరు ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, హాస్టల్ సిబ్బందిని, విద్యార్థులను రహస్యంగా విచారిస్తే మరికొన్ని విషయాలు బహిర్గతం అవుతాయని ప్రాధేయపడుతున్నారు.

ప్రతిష్టకు భంగం కలిగిస్తే ఉపేక్షించం: ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా వ్యవహరిస్తే ఉపేక్షించమని ఎస్పీ వకుల్‌జిందాల్ హెచ్చరించారు. జిల్లాలోని సంత మాగులూరు పోలీస్ స్టేషన్‌లో బుధవారం వార్షిక తనిఖీ నిర్వహించారు. గ్రామ సచివాలయ మహిళ పోలీసులు, పోలీస్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై శాఖ పరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది నిర్వహిస్తున్న విధులు గురించి, గ్రామ సచివాలయ పరిధిలలోని రౌడీలు సస్పెక్ట్‌లు, పాత నేరస్తులు సమాచారం, స్థల వివాదాలు, కుటుంబ తగా దాలు, వర్గ విభేదాలు గతంలో జరిగిన నేరాలు అందు లోని ముద్దాయిల సమాచారాన్ని విపులంగా అడిగి తెలు సుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అంకితభావం, నిబద్ధతతో విధులు నిర్వహిస్తే సమాజంలో గౌరవం గుర్తింపు లభిస్తుందని సిబ్బందికి సూచించారు. గ్రామ సచివాలయ మహిళా పోలీసులకు సచివాలయ పరిధిలోని గ్రామాలపై పూర్తిస్థాయి అవగాహన ఉంటే నేరాలను నిరోధించవచ్చునని తెలిపారు. గ్రామ సచివాలయ మహిళ పోలీస్‌లు నిర్వహిస్తున్న విధులను నిశితంగా పరిశీలిస్తున్నామన్నారు. గ్రామాలలోని ప్రజలకు, విద్యార్థులకు దిశ యాప్, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బ్యాడ్‌టచ్‌లపై అవగాహన కల్పించాలన్నారు. కుటుంబ వివాదాలు, ఆస్తి తగాదాలు, వర్గ విభేదాల గురించిన సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకొని మహిళ పోలీస్ డ్యూటీ ట్రాకర్ వెబ్‌సైట్‌లో పొందుపరచాలన్నారు. పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లు మహిళా పోలీసులు వెబ్ సైట్‌లో పొందుపరిచిన వివరాలను తెలుసుకొని ముందస్తుగా వాటిపై చర్యలు తీసుకుంటే అవి తీవ్ర నేరాలుగా పరిణమించకుండా కట్టడి చేయవచ్చునన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది, గ్రామ సచివాలయ మహిళ పోలీస్‌లు విధులు పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించే వివిధ క్రైమ్ రికార్డులను, సిడి ఫైల్స్‌లను క్షుణ్ణంగా పరిశీలించి, కేసుల దర్యాప్తు సాగిన విధానం, కేసు యొక్క పురోగతి పరిశీలించి వాటి వివరాలను తెలుసుకున్నారు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని పెండింగ్ కేసుల దర్యాప్తులో వేగవంతం చేయాలని ఎస్సైకి సూచించారు. సంతమాగులూరు పోలీస్ స్టేషన్ పరిధిలో నామ్‌హైవే, కే.జి రోడ్డులలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలన్నారు. గతంతో పోలిస్తే రోడ్డు ప్రమాదాలను, రోడ్డు ప్రమాదాల వలన గాయపడే వారి సంఖ్య, మృతి చెందే వారి సంఖ్యను గణనీయంగా తగ్గించగలిగామన్నారు. అనంతరంపోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ మొక్క నాటారు. ఈ వార్షిక తనిఖీలో బాపట్ల డీఎస్పీ టి.వెంకటేశులు, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఏ.శ్రీనివాస్, సంతమాగులూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.ప్రభాకర్ , ఎస్సై ఏమ్.వి శివకుమార్, సి.సి హరికృష్ణ తదితరులున్నారు.

రొయ్యల చెరువుల వద్దే యాంటీబయోటిక్ పరీక్షలు

- రూ.1.50 కోట్లతో ఎలిశా మొబైల్ ల్యాబ్ ప్రారంభం
- లాంఛనంగా ప్రారంభించిన చాయిస్ గ్రూప్ చైర్మన్ జోస్ థామస్, మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్
- దేశంలో తొలిసారిగా పరిచయం చేసిన సతీష్ ఫుడ్ పార్క్

విశాలాంధ్ర - బాపట్ల : రొయ్యల చెరువుల వద్ద క్షేత్ర స్థాయిలో రొయ్యలకు యాంటీబయోటిక్ పరీక్షలు చేసి రొయ్యల నిల్వ, ఆరోగ్యం, నాణ్యతపై ఖచ్చితమైన సమాచారన్ని ఇచ్చేందుకు ఛాయిస్ గ్రూప్ మొబైల్ ఎలిశా మొబైల్ ల్యాబ్‌ను దేశంలో తొలిసారిగా అందుబాటులోకి తెచ్చిందని ఛాయిస్ గ్రూప్ ఎండి జోస్ థామస్, మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్‌లు తెలిపారు. బాపట్ల నియోజకవర్గంలోని కర్లపాలెం మండలం దమ్మనవారి పాలెం గ్రామంలో సతీష్ ఫుడ్ పార్క్ ఆవరణంలో రూ. 1.50 కోట్లతో ఎలీశా మొబైల్ ల్యాబ్‌ను బుధవారం సాయంత్రం లాంఛనంగా ప్రారంభించారు. వారు మాట్లాడతూ ప్రపంచ వ్యాప్తంగా రొయ్యలకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో నాణ్యత స్థిరత్వానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఆక్వారైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆక్వా మొబైల్ టెస్టింగ్ ల్యాబ్‌ను అందుబాటులోకి తెచ్చామన్నారు. ఆక్వా రైతుల చెరువుల వద్దనే యాంటీ బయోటిక్ పరీక్షలు చేయటానికి అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో పరీక్షలు జరిపి అక్కడే రొయ్య పరిస్థితి తెలుపనున్నట్లు తెలిపారు. గతంలో రైతులు రొయ్యలకు పరీక్షలు చేయించాలంటే చాలా అవస్థలు పడుతూ సుధూర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఉంటుందని నేడు ఈ మొబైల్ ల్యాబ్‌తో రైతులకు ఖర్చుతో పాటు త్వరగా రొయ్యల పరిస్థితి తెలుసుకుని నాణ్యమైన రొయ్యల ఉత్పత్తి తాయారు చేసుకోవచ్చున్నారు. మొట్టమొదటిసారిగా బాపట్ల నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఈ మొబైల్ ల్యాబ్ ఆక్వా చెరువుల వద్దకెళ్ళి అన్ని రకాల పరీక్షలు చేసి వెంటనే తెలియచేసే అవకాశం ఉంటుందన్నారు. ఆక్వాసాగులో మెరుగైన నాణ్యత కోసం ఈ సంచలనాత్మక మైన నిర్ణయం తీసుకోవటం జరిగిందన్నారు. ఈ రంగంలో సాంకేతిక పురోగతిలో ఛాయిస్ గ్రూప్ ఎల్లప్పుడూ ముందుంజలో ఉంటుందన్నారు. ఈ మొబైల్ ల్యాబ్‌ను అవిష్కరించటం నమూనా శ్రేష్టతకు నిబద్ధతను మరింతగా ప్రదర్శిస్తుందన్నారు. రొయ్యల రైతుల ప్రత్యేక అవసరాలను తీర్చేందుకు రూపొందించిన ఈ ల్యాబ్ క్షేత్రానికి తీసుకురావటం ద్వారా ఆక్వా రంగంలో నాణ్యత పెరుగుతుందతున్నారు. ఈ కార్యక్రమంలో ఛాయిస్ కంపెనీ సీవోవో గౌరవ్ రాథూర్, తేజ, జోసీజాకబ్ పాల్గొన్నారు.

బిడ్డల భవిష్యత్తు కోసం టీడీపీకి ఓటు వేయండి

- వేగేశన నరేంద్రవర్మ
- బోలాయపాలెం వర్మకు జన నీరాజనం

విశాలాంధ్ర - కర్లపాలెం : రాష్ట్రంలో ఆరాచకపాలన సాగుతుందని చదువుకున్న బిడ్డలకు ఉద్యోగాలు లేక భవిష్యత్తు అంధకారంగా మారుతుందని ఓటుతో బిడ్డల భవిష్యత్తును నిర్ణయించే హక్కు మీ చేతుల్లోనే ఉందని టీడీపీకి ఓటు వేసి గెలిపించాలని నియోజకవర్గ ఇంచార్జి వేగేశన నరేంద్రవర్మ పిలుపునిచ్చారు. ఇంటింటికి తెలుగుదేశం, మీ మాట - నా బాట కార్యక్రమం, భవిష్యత్తుకు గ్యారెంటీ మ్యానిఫెస్టో ప్రచారంలో మండలంలోని బోలయాపాలెం గ్రామంలో నిర్వహించిన ప్రచారానికి జనం వేగేశనకు నీరాజనం పలికారు. పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ విధానాలను వివరిస్తూ మహిళలకు ప్రాధాన్యతను ఇస్తూ వారికి చీర,నిత్యావసర వస్తువులు తెచ్చుకునే సంచి, ఆ కరపత్రాలు అందజేసి ఆశీర్వదించమని కోరారు. ఈ సందర్భంగా వేగేశన మాట్లాడుతూ మీ మాటే నా బాటగా అనే నినాదంతో మహిళమణులను నా తోబుట్టువుగా భావించి పసుపు కుంకుమ ఇచ్చి ఆశీస్సులు అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామ ప్రజల ఆదరణ, ప్రేమాభిమానాలు చూస్తుంటే చాలా సంతోషంగా ఉదని రాబోయే రోజుల్లో కూడా ఇదే ఉత్సహం తో పనిచేసి గ్రామంలో టీడీపీకి భారీ మెజారిటీ వచ్చేలా కృషి చేయాలన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మహిళలు అన్నీ రంగాల్లో రాణించే వారన్నారు. మహిళల రక్షణ కోసం టీడీపీ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. కానీ నేడు అందుకు భిన్నంగా వైసీపీ ప్రభుత్వం ఎంతకు దిగజారిందో గమనించి ఓటు అనే ఆయుధంతో వారికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం మండల అధ్యక్షులు ఏపూరి భూపతి రావు, పార్లమెంట్ నాయకులు నక్కల వెంకటస్వామి, పార్టీ నాయకులు,అనుబంధ విభాగ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

ఆర్టీసి డిపోలో సమస్యల కొలువు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల ఆర్టీసీ డిపోలో సమస్యలతో ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు. చినుకు పడితే చిత్తడిగా మారుతుంది. స్టేషన్ రోడ్డు నుండి ఇన్ గేట్ గుండా ఆర్టీసి డిపో లోకి రావాలంటే గేటు వద్ద నున్న గుంటలో చిన్న వర్షం కురిస్తెనే వర్షపు నీరు నిలిచి ప్రజలు నానా ఇబ్బంది పడుతున్నారు. గేటు ప్రదేశం మొత్తం గుంటలో నీరు నిలిచి ఉండటంతో అత్యవసరంగా లోపలికి రావాలంటే నానా అగచాట్లు పడుతున్నారు. విషయం తెలియక ద్విచక్ర వాహనాలపై వచ్చేవారు గుంటల్లో నిలిచి గాయాల పాలు అవుతున్నారు. చాకచక్యంగా నడిపితే తప్ప వాహనాలు లోపలికి వచ్చే పరిస్థితి లేదు. ఆటోలు బస్సుల వద్దకే వచ్చి ప్రయాణీకులను ఎక్కించు కోవడానికి పోటీలు పడుతుండటంతో బస్సులు బయటకు రావడానికి ఇబ్బందులు ఎదురు అవుతున్నాయి. ఎంట్రన్స్ గేటు వద్ద ఆటోలు అడ్డం పడుతుండటంతో బస్సులు బయటకు రావడానికి అడ్డంకులు ఏర్పడుతున్నాయి. ఆటోలు బస్సు స్టాండు లోనికి రాకూడదు అనే నియమం ఉన్నప్పటికీ యధేచ్ఛగా లోపలికి వస్తున్న ఆటోలను అడ్డుకునే వారే లేరు. ఆర్టీసి ప్రధాన ద్వారం వద్ద టీ దుకాణానికి అనుమతులు ఇవ్వడంతో ఆ ప్రాంతంలో ద్విచక్ర వాహనాలను పార్కింగ్ కోసం నిలిపి ఉంచుతున్నారు. ప్రయాణీకులు, ముఖ్యంగా మహిళలు, పిల్లలు డిపోలోకి రావాలంటే ఇబ్బందులు పడుతున్నారు. మహిళలను, పిల్లలను, తమ వారిని డిపోలో దింపడానికి వచ్చే వారు అసౌకర్యం చెందుతున్నారు. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో బస్ డిపోలోకి రావాలంటే అడ్డుగా ఉన్న వాళ్ళను తప్పించుకుని లోపలికి వెళ్లడానికి సాహసం చేయవలసి వస్తున్నది. జిల్లా లోనే అత్యధికంగా ప్రయాణీకుల ద్వారా ఆదాయాన్ని ఆర్జిస్తున్న డిపో అధికారులకు ప్రయాణీకుల సమస్యలు పట్టవా?డిపో మేనేజర్ జే శ్యామలను వివరణ కోరగా ఇన్ గేటు వద్ద గుంట గురించి మునిసిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు తో మాట్లాడటం జరిగిందని, పైపులైన్లు ఉండటం వల్ల త్వరలోనే ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడి గుంటను పూడ్చి, నీరు నిలువ ఉండకుండా చూస్తామని తెలిపినట్లు తెలిపారు. ఆటోలను లోనికి రాకుండా, బస్సులకు అడ్డుపడే వాటిని నియంత్రించడానికి సిబ్బందిని నియమిస్తామని అన్నారు. ప్రధాన ప్రవేశ ద్వారం వద్ద ఉన్న టీ దుకాణాన్ని ఆపించడానికి ఉన్నతాధికారులకు సమాచారం పంపినట్లు తెలిపారు. టెండర్ టైమ్ పూర్తి అవగానే తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను స్థానిక శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి పరిశీలించారు. వేటపాలెం మండలం కొత్తపేట పంచాయతీ పరిధిలో రూ.40 లక్షల వ్యయంతో కొత్తపేట సచివాలయం-1 నిర్మాణ అభివృద్ధి పనులను సందర్శించారు. అదే ప్రాంగణంలో రూ.15 లక్షల వ్యయంతో జరుగుతున్న పంచాయతీరాజ్ కార్యాలయంలో జరుగుతున్న భవన మరమ్మత్తుల పనులను పరిశీలించారు. అధికారులకు మార్పుల గురించి తగు సూచనలు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలతో పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డీఈ శేషగిరిరావు, డీఈ పిఐయూ రాజన్ బాబు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, శర్మ, జంగిలి వెంకట రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

మల్లె తోటలను పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని కావూరి వారిపాలెం పంచాయతీలో మల్లెపూల తోటలు తెగుళ్ల బారిన పడి దెబ్బ తినిపోతున్నాయని జిల్లా అధికారుల దృష్టికి స్థానిక రైతులు తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా అధికారులు శాస్త్రవేత్తలతో కలిసి మల్లె తోటలను పరిశీలించారు. పంట వేసిన చోటే మరల మరల తోటలు వేయకుండా పంట మార్పిడి చేయవలెనన్నారు. ఎండిన కొమ్మలను కత్తిరించవలెననీ, మొక్కలు నాటేటప్పుడు మొదట్లో కొంచెం ఎర్రమట్టి వేయాలని అన్నారు. శిలీంద్ర నాశని మందులను తగు మోతాదులో వాడలని తెలిపారు. రామేశ్వరం నుండి వచ్చే మొక్కలు సరిగ్గా ఎదగడం లేదని రైతులు తెలపగా కడియం నుండి మొక్కలు తెప్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల సీనియర్ శాస్త్రవేత్త ఓబయ్య, జిల్లా ఉద్యానవన శాఖ అధికారిణి జెన్నెమ్మ, డివిజన్ హెచ్ఓ అలేఖ్య, చీరాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి, ఆర్బికే అధికారిణి ఏమేలియా, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు సైకిళ్ల పంపిణీ

విశాలాంధ్ర - కొరిశపాడు : తిమ్మనపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ సహకారంతో బాలికలు 18 సైకిళ్లను శాప్ నెట్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్య అందజేశారు.ఆయన మాట్లాడుతూ దాతల సహకారంతో ఉన్నత చదువులు చదివి మంచి స్థాయిలో నిలవాలన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ చుండూరి కిషోర్ బాబు, డిస్ట్రిక్ట్ సెక్రటరీ కోగంటి గోపాలకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ సురేంద్రబాబు , జిల్లా ట్రెజరర్ గుండపనేని కిషోర్ బాబు, రోటరీ డిస్ట్రిక్ట్ ఎక్స్ ప్రెసిడెంట్ నాదెండ్ల శ్రీనివాస్ రావు, గుండపనేని గోపి కిషోర్ హెడ్మాస్టర్ జాగర్లమూడి శ్రీనివాసరావు, రోటరీ వికాస్ తిమ్మనపాలెం పి. అరవింద్ బాబు, సాదినేని రఘుబాబు, ముసులూరి వెంకట్రావు గ్రామ సర్పంచ్ ప్రసన్న కుమారి శ్రీనివాసరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు గ్రామస్తులు, రోటరీ క్లబ్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

మొహిద్దీన్‌బీ మృతికి సీపీఐ నేతల నివాళి

విశాలాంధ్ర - సంతమాగులూరు : ఏల్చూరు నామ్ రహదారిపై మంగళవారం సాయంత్రం జరిగిన కారు ప్రమాదంలో సీపీఐ పార్టీ గ్రామ శాఖ సభ్యురాలు షేక్.మొహిద్దీన్ బీ (70) దుర్మరణం చెందిన సంగతి తెలిసిందే. బుధవారం సాయంత్రం కుటుంబ సభ్యులు, బంధువుల సమక్షంలో ఆమె అంత్యక్రియలు నిర్వహించారు. అంతకంటే ముందు సీపీఐ సంతమాగులూరు మండల శాఖ సహాయ కార్యదర్శి కాలేషాగారి ఖాదర్ బాషా, గ్రామ శాఖ సభ్యులతో కలిసి మొహిద్దీన్ బీ భౌతిక కాయాన్ని సందర్శించారు. ఆమె మృతికి సంతాపంగా పార్టీ జెండాను కప్పి విప్లవ జోహార్లు అర్పించారు. సీపీఐ పార్టీ తలపెట్టిన ప్రతి కార్యక్రమంలోనూ ఆమె పాల్గొని మద్దతు పలికేవారని గుర్తు చేసుకున్నారు. ఆమె అకాల మరణం పార్టీకి తీరనిలోటు అని ఆవేదన వ్యక్తంచేశారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో సీపీఐ అద్దంకి నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు నక్క ఆంజనేయులు, ఏల్చూరు గ్రామ శాఖ కార్యదర్శి మేకల రమణయ్య, సభ్యులు షేక్.మౌలాలి, మొగిలి వెంకటేశ్వర్లు, నాగూర్ వలి, పుల్లగూర ఫణీంద్ర, ఎస్టీయూ నాయకులు షేక్.ముస్తఫా, సానుభూతిపరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష
ప్రతి పేదవాడికి వరం

-ఎంపీపీ కడప లక్ష్మీ

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని వెల్లుపల్లె సచివాలయం పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో గిద్దలూరు ఎంపీపీ కడప లక్ష్మీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమం ముందంజలో ఉందని అన్నారు. అదేవిధంగా జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రతి పేదవాడికి ఇంటి వద్దకే 11 రకాల సర్టిఫికెట్లను రాష్ట్ర ప్రభుత్వం అందించే మహోత్తర కార్యక్రమం భారతదేశంలో ఏ రాష్ట్రంలో జరగడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఎంపీడీఓ హైమవతి , సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ బి.ఓబుల రావు, మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీ బాలవెంటరెడ్డి , మాజీ ఎంపీటీసీ కైప పుల్లారెడ్డి, రామలింగ స్వామి, వైస్ సర్పంచ్ ఎరువ లింగారెడ్డి, తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ కొర్ర నాగయ్య పాల్గొన్నారు.

గొర్రెలకు ఉచితంగా ఇన్సూరెన్స్ సౌకర్యం

విశాలాంధ్ర-మార్కాపురం : పశు బీమా పథకంలో గొర్రెలకు ఉచితంగా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, గొర్రె ఖరీదును రూ 6వేల నుండి 10 వేలకు పెంచాలని ఏపీ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కమిటీ కార్యదర్శి తోట తిరుపతిరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పశువర్ధక శాఖ అధికారి ద్వారా రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కొంత కాపర్లకు ఉపయోగపడుతున్న వైఎస్ఆర్ పశు నష్టపరిహార పథకాన్ని రద్దు చేయడం జరిగిందని, దానికి సంబంధించి రావాల్సిన పెండింగ్ నిధులు కూడా పూర్తిస్థాయిలో పెంపకం దారులకు జమ కాలేదు అన్నారు. దాని స్థానంలో పశు బీమా పథకం పేరుతో కొత్త పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.